



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

శనివారం | 15 నవంబర్ 2025





# మార్చురీకి రావడమే మహా పాపం

- చనిపోయిన వారికి మరో చావు
- పేరు గొప్ప ఊరు దిబ్బ
- రాజంపేట ఆసుపత్రి కి నిర్లక్ష్యమే శాపం
- పేరుకే పెద్ద ప్రభుత్వ ఆసుపత్రి..
- బాడీ ఫ్రీజర్‌కు గతి లేదు

**రాజంపేట,మేజర్ న్యూస్:** ఆ ఆసుత్రికి మరణించి మార్చురీ కి వెళ్తే మహా పాపం అన్నట్లుగా పరిస్థితి తయారయింది. మరణించిన వారిని ఆ హాస్పిటల్లో పోస్ట్మార్టం కోసం మార్చురీకి తరలిస్తే శవాలు కూడా మరోసారి మరణిస్తాయి. పార్లమెంట్ కేంద్రమైన రాజంపేట లో గుర్తు తెలియని వాహనాలు ఢీ కొని మరణించిన.. ప్రమాదంలో మరణించినా.. ఆత్మహత్య చేసుకున్నా.. ప్రతి మృతదేహం ఈ ప్రభుత్వ ఆసుపత్రి కి రావల్సిందె. ఒక్కోసారి రెండు, మూడురోజులు సైతం భద్రపరచాల్సిన అవసరం ఉంటుంది. అలాంటి చోట అత్యవసరమైన ఫ్రీజర్ లేక అవస్థలు పడాల్సి వస్తోంది. నెలలు గడుస్తున్నా ఈ సమస్యను పరిష్కరించేవారే లేరు.రెడ్డిపల్లి ప్రమాద ఘటనలో తొమ్మిది మంది మరణించిన విషయం తెలిసిందే. ఆ రోజు దయనీయ పరిస్థితి చూస్తే చూపరులు సైతం కన్నీటి పర్యంత మయ్యారు. మృతదేహాలకు ఫ్రీజర్ లేకుండా కింద పడుకో బెట్టి మృతదేహాన్ని భద్ర పరిచిన వైనం ఈ ఆసుపత్రి దుస్థితిని తెలియజేస్తుంది.

**ఆసుపత్రిలో మూడు బాడీ ఫ్రీజర్‌లు..**

**మూడు మరమ్మతులు చేసిన నిరూపయోగం**

ఈ ఆస్పత్రిలో మూడు బాడీ ఫ్రీజర్లు ఉన్న ఉపయోగంలో తెచ్చేందుకు మాత్రం అధికారులు ప్రయత్నించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా మరణించి ఇక్కడికి తీసుకు వస్తె మృతదేహం నుంచి గంటల వ్యవధిలోనే దుర్వాసన ప్రారంభమవుతుంది. ఫ్రీజర్లో పెట్టకపోతే ఆసుపత్రి పరిసరాల్లో సమస్య తీవ్రమయ్యే అవకాశాలు ఉంటాయి. ఆసుపత్రిలో ఉన్న మూడు బాడీఫ్రీజర్లు నిరుపయోగంగా మారాయి. దీనికి మరమ్మతులు చేయించినా ప్రయోజనం ఉండదని తెలిసిన ఎవరు మరణిస్తే వారి కుటుంబ సభ్యులే బాడుగకు బాడీ ఫ్రిజర్లు తెచ్చుకుంటారులే మనకేం పని అని ఎక్కడ అధికారులు ఆలోచిస్తూ ఉండడంతో కాసులు లేని వారి బాడీ లు కంపు కొట్టాల్సిందే.





**నెల కు సరాసరి 10 నుంచి 15 మృతదేహాలు**

రాజంపేట – కోడూరు రెండు నియోజకవర్గాలకు ఇదే ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి. ఇక్కడ నెలకు 10 నుండి 20 మృతదేహాలకు మరణోత్తర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. అలాంటి చోట బాడీ ఫ్రీజర్ లేకపోవడం గమనార్హం. ఆసుపత్రి పర్యవేక్షకులు పరిస్థితిపై స్పందించి అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. కనీసం స్వచ్ఛంద సంస్థలు, దాతలను సంప్రదించి అయినా ఆసుపత్రికి అందించేలా చొరవ తీసుకుంటే ప్రయోజనం చేకూరుతుంది అని సి పి ఐ రాజంపేట పట్టణ కార్యదర్శి సికిందర్ అన్నారు. ఈ ఏరియా వైద్యశాల మీద మంత్రివర్యులు పర్యవేక్షించి ఇక్కడ సరియైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సికిందర్ డిమాండ్ చేశారు.

**శవం వస్తే వ్యాపారం...అద్దె ఫ్రీజర్ల వ్యాపారస్థులు అధిక వసూలు**

ఆసుపత్రిలో బాడీ ఫ్రీజర్ అందుబాటులో లేకపోవడం. నిర్వాహకులు శవాన్ని భద్రపరిచేలా ఎలాంటి బాధ్యత తీసుకోకపోవడంతో బాధితులందరూ తప్పని పరిస్థితుల్లో అద్దెకు బాడీఫ్రీజర్లను తెచ్చుకుంటున్నారు. వీటికి అద్దె ఎంత చెప్తే అంత.. చనిపోయిన వ్యక్తి సంపన్నుడు కి ఒక రేటు మధ్యతరగతి వ్యక్తి కి ఒక రేటు. 4వేల మొదలు 6 వేల వరకు మిగతా 2లో

# వెల్లువిరిసిన మతసామరస్యం

**-అయ్యప్పలకు భిక్ష ఏర్పాటు చేసిన ముస్లింలు**

**గాలివీడు,మేజర్ న్యూస్:** మండలకేంద్రంలో మతసామరస్యం వెల్లివిరిసేలా పెద్దచెరువు కట్టమీద శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో అయ్యప్ప మాలధారులకు ముస్లింలు భిక్ష ఏర్పాటు చేశారు. మిట్టపల్లి గోపికృష్ణ రెడ్డి,అమీన్ (మెడికల్ స్టోర్) వారి సౌజన్యంతో శుక్రవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన మిగతా 2లో



# కార్యకర్తల బాధ్యత నాది

**-పార్టీ గెలుపు బాధ్యత మీది**

**-కలిసి కట్టుగా పని చేద్దాం**

**-టీడీపీ జెండా ఎగరవేద్దాం,,**

**-రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు**

**రాజంపేట,మేజర్ న్యూస్:** కార్యకర్తలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడం నా బాధ్యత,పార్టీ గెలుపు మీబాధ్యత అని,కలిసి కట్టుగా పనిచేసి నియోజకవర్గం లో టీడీపీ జెండా ఎగురవేద్దాం అని రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం రాజంపేట టీడీపీ కార్యాలయంలో కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశం చేశారు.తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక, మీరు గెలిపిస్తేనే పార్టీ గెలుస్తుంది మిగతా 2లో



## రాష్ట్ర స్థాయి క్రీడలకు సుండుపల్లె విద్యార్థులు

### -బేస్ బాల్, హ్యాండ్ బాల్ సాఫ్ట్ బాల్ జిల్లా జట్లలో స్థానం



**సుండుపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి సెలెక్షన్ లలో సత్తా చాటి రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న క్రీడలకు ఉమ్మడి కడప జిల్లా జట్లలో స్థానం సాధించారు. అండర్ 14బేస్ బాల్ జిల్లా జట్టులో నాగ చైతన్య, అండర్ 17 విభాగంలో సంధ్య, హ్యాండ్ బాల్ అండర్ 14లో ఆఫీఫా, చందుప్రియ, దీపిక లు ప్రధాన జట్టుకు ఎంపిక కాగా స్టాండ్ బైగా జైబా, అండర్ 17 జట్టుకు అహనా ఎంపికయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు షకీరా బేగం, ఫిజికల్ డైరెక్టర్ రాధారాణి తెలిపారు.అన్నమయ్య జిల్లా కేంద్రంలోని మాసా పేట ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ఎంపికలలో తమ పాఠశాల బాలికలు ప్రతిభ కనబరచి జిల్లా జట్లలో స్థానం సాధించడం అభినందనీయమన్నారు.బేస్ బాల్ అండర్ 17 రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 26నుంచి నంద్యాలలో, 29 నుంచి అండర్ 14బేస్ బాల్ పోటీలు చిత్తూరు జిల్లా పలమనేరులో, అండర్ 14హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలు కలికిరి లో జరుగుతాయని ఫిజికల్ డైరెక్టర్ రాధారాణి తెలిపారు. సాఫ్ట్ బాల్ అండర్ 14 జట్టుకు నాగ చైతన్య, షర్మిల, స్టాండ్ బై లు గా పుష్పాంజలి, వర్షిత ఎంపికయినట్లు పేర్కొన్నారు.సాఫ్ట్ బాల్ రాష్ట్ర స్థాయి అండర్ 14పోటీలు ఈనెల 22నుంచి పులివెందులలో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

## డంపింగ్ యార్డ్ ప్రదేశాన్ని చూపాలని వినతి



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండల కేంద్రంలోని డంపింగ్ యార్డ్ లోని చెత్తాచెదారం, కళేబరాలు, కుళ్ళిన వాసనతో పేరుకుపోయిందని దీంతో పాటు ఈ దుర్గంధం మొత్తం గత వర్షాలకు అక్కమ్మచెరువు నీటిలో కలిసి నీరు కలుషితమైనట్లు గ్రామస్తుల ఆరోపించారు. ఈ విషయమై శుక్రవారం గ్రామస్తులు డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ కు వినతి పత్రం ఇచ్చారు. ఆయన వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ ప్రదేశాన్ని పరిశీలించి అక్కమ్మ చెరువులో కాలుష్యాన్ని గుర్తించి పరిష్కారానికి గ్రామంలోని చెత్త చెదారాన్ని ములకలచెరువు రహదారులో ప్రభుత్వ స్థలంలో తరలించడానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.

## ఎంపీపీ లక్ష్మీనరసమ్మపై ఎంపీటీసీల అవిశ్వాస తీర్మానం

### - ఆమోదించిన మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** మండల ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం బి.కొత్తకోట మండలంలో 11 ఎంపీటీసీలు (అందరూ వైఎస్ఆర్సిపి పార్టీకి చెందినవారు) ఉండగా వారిలో ప్రస్తుత ఎంపీపీ లక్ష్మీ నరసమ్మ సమావేశానికి హాజరు కాలేదు.ఆమె 3 నెలలు సెలవు పెట్టింది.మిగతా 10 మంది ఎంపీటీసీలు సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి సమక్షంలో హాజరై,ప్రస్తుత ఎంపీపీ కె.లక్ష్మీనరసమ్మపై అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలుపగా సబ్ కలెక్టర్ చల్లాకళ్యాణి ఎంపీటీసీల నిర్ణయాన్ని సమర్థిస్తూ ఎంపీపీ లక్ష్మీనరసమ్మ ను ఎంపీపీ బాధ్యతలు నుండి తొలగించారు.కొత్త ఎంపీపీ ప్రక్రియను కలెక్టరుతో మాట్లాడి సభ్యులకు తెలియజేస్తామని పేర్కొన్నారు.అవిశ్వాస తీర్మానం సందర్భంగా ఎలాంటి విశేషాలు లేకపోవడం కొసమెరుపు.

## గుంత రాజు పల్లి ఎంపీపీ ఎస్ నందు సోషల్ ఆడిట్

**సుండుపల్లి మేజర్ న్యూస్:** ఎంపీపీ ఎస్ గుంతరాజు పల్లి పాఠశాల నందు శుక్రవారం సోషల్ ఆడిట్ కార్యక్రమము నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం ను సోషల్ ఆడిటర్ జి దిలీప్ కుమార్ చేయడం జరిగినది పలు అంశాలు పై ఆరా తీయడం జరిగినది అనగా మిడ్ డే మిల్స్,టాయిలెట్స్, గ్రాంట్స్,ఎగ్జామ్స్ ఉపాధ్యాయుల పనితీరు విద్యార్థులు ఎన్రోల్మెంట్ అంశాల మొదలగు మీద ఆడిట్ చేసి అతను సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగినది. ఉపాధ్యాయులు భాస్కర్ నాయుడు, శంకర్, సిఆర్పి రెడ్డి భూషణ్ పాల్గొన్నారు.

## వెల్లువిరిసిన మతసామరస్యం

(మొదటి పేజీ తరువాయి)భిక్ష కార్యక్రమంలో అయ్యప్పలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఏటా మతసామరస్యంతో సోదర భావాన్ని పెంపొందిస్తూ పవిత్ర కార్తీక మాసంలో అయ్యప్పస్వామి మాలధారులకు భిక్షను ఏర్పాటు చెయ్యడం ఆనవాయితీగా వస్తోందన్నారు.ఎంతో కఠోరమైన అయ్యప్ప దీక్ష చేస్తున్న భక్తులకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని ముఖ్య అతిథి మైనారిటీ యువ నాయకులు నిజాముద్దీన్ అభిప్రాయపడ్డారు.కుల మతాలు వేరైనా మానవత్వంతో సమభావనతో మెలగాలని కోరారు. ఈకార్యక్రమంలో సమీర్,వినోద్,నాయుడు,అంజాద్ బాషా,హలీమ్, యూనిస్,సలీం,అజీజ్,జైద్ లతీఫ్, యూసుఫ్, జైరాం రెడ్డి,భాస్కర్ రెడ్డి,హెూటల్ నాయుడు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.





# కార్యకర్తల బాధ్యత నాది

(మొదటి పేజీ తరువాయి)అని,తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.నియోజకవర్గ స్థాయి రాష్ట్ర,పార్లమెంట్, మండల,క్లస్టర్,యూనిట్,గ్రామ అధ్యక్షులు, కన్వీనర్లతో పార్టీ సమీక్ష సమావేశం ఆయన నిర్వహించారు.నిజాయితీ నిబద్ధతతో పని చేసే వారికి నేను ఎల్లప్పుడూ ఉంటానని,పార్టీ అధిష్టానం అప్పజెప్పిన బాధ్యతలను సమిష్టి కృషితో నెరవేరుద్దాం అని పార్టీ శ్రేణులకు అయన పిలుపునిచ్చారు.టిడిపి ఆవిర్భావం ప్రజల మన్ననలు పొందిన పార్టీగా నిలవడానికి కారణం పార్టీ కార్యకర్తల కష్టమేనని,త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కార్యకర్తలు సత్తా చాటే సమయం ఆసన్నమైనదని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు, రాష్ట్ర పార్టీ నాయకులు,పార్లమెంట్ కమిటీ సభ్యులు, అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,మండల క్లస్టర్ ఇన్చార్జ్ లు, యూనిట్ ఇన్చార్జ్ లు గ్రామ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# మార్చరీకి రావడమే మహా పాపం

(మొదటి పేజీ తరువాయి)అధికమవుతున్నాయని బాధితులు చెబుతున్నారు.డబ్బు లేని వాడు నేల పైనే , కొన్ని సందర్భాల్లో బాడీ ఫ్రీజర్ లేని మృతదేహానికి తరలించేందుకు కొందరు వాహనదారులు ఇష్టపడటంలేదని, శవాన్ని భద్రపరిచి తీసిన తర్వాత అసలే ముందుకురావడం లేదని చెబుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆసుపత్రిలో బాడీ ఫ్రీజీర్లను దాతల సాయంతో అయినా లేక కొత్త కొనుగోలు చేసి అయినా ఏర్పాటు చేయాలని ప్రజలు వేడుకొంటున్నారు.

**పేదవారి పరిస్థితి ఏంటి**

గత రాత్రి ఉరి వేసుకుని మృతి చెందిన హరిప్రసాద్ భార్య రాజంపేట ఆసుపత్రిలో ఫ్రీజర్ లేదని మాలాంటి లేని వారి పరిస్థితి డబ్బు పెట్టుకుని ఎక్కడి నుంచి తీసుకురావాలని వాపోయింది. పేదల ఆసుపత్రి అని ఇక్కడికి వస్తే కాసులు ఉంటే కంపు రాకుండా బాడీ ఫ్రీజర్ లు మృతదేహం కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి. ఒకవేళ కాసులు లేకపోతే మాత్రం వీరు పోస్టార్టం చేసిన అంతవరకు అది కుళ్ళిన ఆ కంపుతోనే భరించవలసిన పరిస్థితి. మొత్తానికి పేరు గొప్ప ఊరు దిబ్బ అనే సామెతకు అసలైన నిర్వచనం ఈ రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి. ఇక్కడి అధికారులు మాత్రం మాకు జీతాలు వస్తె చాలు ఎవరి బాధలు మాకెందుకు అనేలా వ్యవహరిస్తున్నారు.

## మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణపై వైఎస్ఆర్సిపి పోరాటం ఆగదు

### - మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ స్పష్టం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకుంటామని వైఎస్సార్సీపీ మదనపల్లె సమన్వయ కర్త నిసార్ అహమ్మద్ స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుతో రాష్ట్రంలో చేపట్టిన కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమం నిస్సార్ అహమ్మద్ ఆద్వర్యంలో దిగ్విజయంగా జరుగుతోంది. ఇందులో భాగంగా మదనపల్లె రూరల్ బసినికొండ, రామాచార్లపల్లిలో శుక్రవారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వ పిపిపి విధానానికి వ్యతిరేకంగా ప్రజల నుండి అనూహ్య రీతిలో స్పందన వస్తోందని,ఇది చూసి వైద్య కళాశాలల ప్రైవేటీకరణ చర్యలను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని నిసార్ అహమ్మద్ డిమాండ్ చేశారు.వైద్య కళాశాల విషయంలో వైఎస్సార్సీపీ పోరాటం ప్రజల్లో చైతన్యం తెచ్చిందని,క్షేత్రస్థాయిలో ప్రభుత్వ చర్యలను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు.మదనపల్లె నియోజకవర్గంలో చేపట్టిన కార్యక్రమాలకు ప్రజల నుంచి వస్తున్న మద్దతు దీనికి నిదర్శనమన్నారు.పిపిపి విధానం ద్వారా ప్రజలపై భారం పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అనూషారెడ్డి,వెలుగు చంద్ర, బావాజాన్, కరుణాకర్ రెడ్డి,కత్తి రాజు,వి.ఎస్.రెడ్డి,ఇర్ఫాన్ షేక్,నాగరాజ రెడ్డి,వాసుదేవా రెడ్డి,మల్లికార్జున రెడ్డి,మహేష్,లక్ష్మీదేవి, రహమతుల్లా,శంకర్ నాయక్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రుల పర్యటనతో మదనపల్లెకు ఒరిగింది శూన్యం

### - మదనపల్లె జిల్లా,మెడికల్ కాలేజీలపై స్పష్టత లేదు

### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ విమర్శలు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాష్ట్ర మంత్రుల పర్యటనతో మదనపల్లెకు ఒరిగింది శూన్యమని మదనపల్లె జిల్లా,మెడికల్ కాలేజీలపై స్పష్టత లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ విమర్శించారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఒక్క మాటైన మాట్లాడని రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి,పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,మెడికల్ కాలేజ్,పిపిపి విధానంపై ఏమీ మాట్లడని వైద్యశాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ అంటూ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ విమర్శలు గుప్పించారు.కూటమి మంత్రుల మదనపల్లె పర్యటనలో మదనపల్లె అభివృద్ధి విస్మరించారన్నారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ మదనపల్లె పట్టణానికి గురువారం కూటమి పార్టీలకు చెందిన ముగ్గురు మంత్రులు వచ్చారన్నారు.వారు రావడానికి ముందు మదనపల్లె ప్రజలు ఎంతో ఆత్రుతతో మదనపల్లె పై వరాలజల్లు కురిపిస్తారని ఎదురు చూశారన్నారు.వారు వచ్చిన తరువాత ఎందుకు వచ్చారు, ఏమీ ఇచ్చారు అని ప్రశ్నించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. మెడికల్ కాలేజ్ పైన వైద్య ఆరోగ్య శాఖమంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రకటన చేస్తే బాగుండేదన్నారు.పౌర సరఫరాల శాఖ మంత్రి వారి పార్టీకి చెందిన వ్యక్తి ప్రమాణ స్వీకారం చేస్తే వచ్చారు,ఇక్కడ అభివృద్ధి,సివిల్ సప్లైపైన ఎలాంటి హామీలు ఇవ్వకుండా వెళ్ళడం దురదృష్టకరమని వాపోయారు.మదనపల్లె పట్టణం అభివృద్ధి,రోడ్ల దుస్థితిపై ఎలాంటి ప్రకటనలు చేయకపోవడం మంత్రుల పర్యటనపై ఇక్కడి ప్రజలలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు.





## చిల్డ్రన్స్ డే సందర్భంగా ఉర్దూ పాఠశాలలో స్వీట్స్ పంపిణీ

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోని ప్రధాన రహదారి సమీపంలో ఉన్న ఉర్దూ పాఠశాల నందు వైసిపి సీనియర్ నాయకులు కొప్పల శంకరయ్య ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే పురస్కరించుకొని స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొప్పల శంకరయ్య చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూ నెహ్రూ అడుగుజాడల్లో యువత, చిన్నారులు నడవాలని దేశభవిష్యత్తు కోసం పెద్దలు చూపిన అడుగుజాడలను ఎంచుకోవాలని చిన్నారులకు పిలుపునిచ్చారు అనంతరం పాఠశాలలో ఉన్న అందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మందల పవన్ సాయి, చెన్నంశెట్టి పురుషోత్తం, కొర్లకుంట శంకర తదితరులు పాల్గొన్నారు.

## ఇమామ్‌లకు, మౌజన్‌లకు జీతాలు విడుదల చేసిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు



**పీలేరు మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మసీదుల్లో పనిచేస్తున్న ఇమామ్ లకు, మౌజన్ లకు పెండింగ్లో ఉన్న గౌరవ వేతనాల కోసం 90 కోట్లు రూపాయలు విడుదల చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాజంపేట పార్లమెంట్ ముస్లిం మైనార్టీ అధ్యక్షురాలు పీలేరుకు చెందిన షేక్ షబానా కరీముల్లా శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇమామ్ లకు నెల వారి గౌరవ వేతనం 10 వేల రూపాయలు, మౌజన్ లకు 5వేల రూపాయల గౌరవ వేతనం ప్రతి నెలా ఇచ్చే విధంగా ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులు విడుదల చేశాడని తెలిపారు. గత సంవత్సరం ఏప్రిల్, మే ,జూన్ నెలల వేతనాలతో పాటు ఈ ఏడాది జనవరి నుండి సెప్టెంబర్ వరకు వేతనాలు చెల్లించాలని సూచించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయటం పట్ల కృతజ్ఞతలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం నారా చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ముస్లింల పట్ల చూపిస్తున్న విశేషమైన శ్రద్ధ, నిబద్ధత, సహకారం ఎనలేనిది అని కొనియాడారు. ముస్లిం లు ఎప్పుడూ టీడీపీ వెంటే ఉంటారని తెలిపారు.

## నారాయణ పాఠశాలలో ఉత్సాహంగా ఎన్.పి.ఎల్ క్రీడోత్సవం



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** పట్టణంలోని నారాయణ పాఠశాలలో నారాయణ ప్రిమియర్ లీగ్ ను శుక్రవారం ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ రకాల ఆటలు పోటీలు ఏర్పాటు చేసి ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు పట్ల ఆసక్తి కలిగివుండాలని,పిల్లల్లో శారీరక మానసిక అభివృద్ధి క్రీడలు ఎంతగానో ఉపయోగకరమని తెలిపారు.అదేవిధంగా జాతీయ బాలల దినోత్సవంని ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి అనంతరం బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల డిజిఎం కొండలరావు,ఏజీఎం రవీంద్ర ఫణి కుమార్,ఆర్.ఐ ఆంజనేయులు, ఏ.ఓ ఆంజనేయులు,ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# కలప అక్రమ రవాణా ను అరికట్టలేని అటవీ శాఖ అధికారులు





**కేవి పల్లి మేజర్ న్యూస్:** పీలేరు నియోజకవర్గం పరిధిలోని ఉన్న ఆరు మండలాలలో అటవీ సంపద అక్రమరవాణా యదేచ్ఛగా జరుగుతున్నప్పటికీని అధికారులు పట్టించుకోవడంలేదని తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ నియోజకవర్గంలో కోట్ల రూపాయలు విలువచేసే అటవీ సంపద ఉంది. రాయచోటి నుండి చిత్తూరు వరకు జాతీయ రహదారి మాత్రమే ఉంది. మిగిలిన రహదారులన్నీ రోడ్డు రవాణా శాఖ పంచాయతీరాజ్ శాఖకు చెందినవి. కలకడ, కెవిపల్లి మండలాలలో భారీ నుండి అతి భారీ వృక్షాలు ఉన్నాయి . వాటిని కోసి రంపాన పెట్టడానికి పీలేరులో రంపపు మిషన్లు ఉన్నాయి. అటవీ సంపదను కాపాడటానికి పీలేరులో క్షేత్రస్థాయి ఫ్లయింగ్ స్క్వాడ్ కార్యాలయాలు ఉన్నాయి కె.వి పల్లి యర్రా వారి పాలెం మండలాల సరిహద్దుల్లో శేషాచలం అడుగులు ఉన్నాయి. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎర్రచందనం వృక్షాలు ఈ ప్రాంతంలోనే ఎక్కువగా ఉన్నాయి. వీటిని కాపాడడానికి అధికారులు విఫలమవుతున్నారు. మారుమూల ప్రాంతాలలో రహస్య సమాచారం సేకరణ వీరు చేయడం లేదు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వారు కేటాయించిన పరిధిలో ఉంటూ వృక్షాలను , వన్య ప్రాణులను కాపాడే బాధ్యత వీరిపై అలాగే ఫారెస్ట్ రేంజర్లు కూడా వారికి కేటాయించిన పరిధులలో ఉండడం లేదు. ప్రభుత్వ పనుల కంటే సొంత పనులకే పరిమితమవుతున్నారు. రంపపు మిషన్లు వద్దకు వెళ్లి నెలసరి మామూలు తీసుకోవడంలో ఉన్న శ్రద్ధ అటవీ సంపదను కాపాడటంలో లేదు. ప్రతి దినం ట్రాక్టర్లలో , లారీలలో వృక్ష సంపద తరలి వెళుతున్నది. దీనిని అరికట్టే బాధ్యత వీరిపై ఉంది.

## కబ్జా కోరల్లో జమ్మికుంట చెరువు



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం తిరుపతి రోడ్డు మార్గం శశి హాస్పిటల్ ప్రక్కన గల జమ్మికుంట చెరువును ఆక్రమించి అనధికార లేఅవుట్స్ వేశారని నేడు ఉమ్మడి చిత్తూరు జిల్లాల అధ్యక్షులు బద్దె భాను ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు వారు మాట్లాడుతూ తిరుపతి రోడ్ మార్గంలో శశి హాస్పిటల్ పక్కన ఉన్న జమ్మికుంట ప్రభుత్వ భూమి ఆక్రమణలు మరియు అక్రమ లేఅవుట్లపై తక్షణ విచారణ జరిపి భూమిని స్వాధీనపరచుకోవాలి జమ్మికుంట ప్రాంతం ఎన్నేళ్లుగా ఆవులు, మేకలు మరియు ఇతర పశు వులకు నీటి కుంటగా ఉపయోగంలో ఉందని ప్రజలందరికీ తెలిసి అది ప్రభుత్వ భూమి ఇటీవలి కాలంలో కొందరు వ్యక్తులు ఈ ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి రహదారి వేసే పనులు చేపట్టి, భూమిని తమస్వంత లేఅవుట్లుగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు దృష్టికి వచ్చింది ఇది పూర్తిగా చట్టవిరుద్ధం మాత్రమే కాక ప్రజా హితానికి, పశువుల నీటి అవసరాలకు కూడా నష్టం కలిగించే చర్యగా పరిగణించిపరిగణించి ఆక్రమణలపై వెంటనే రెవెన్యూ అధికారులు విచారణ జరిపి భూమిని ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకోవాలి.ఆ భూభాగంలో అనధికారికంగా ఏర్పాటు చేయబడుతున్న అక్రమ లేఅవుట్లను పూర్తిగా రద్దు చేసి, ఇందులో పాలుపంచుకున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి ఈ ప్రాంతానికి సంబంధించి ప్రభుత్వ రికార్డులు, %ఖీవీదీ% స్కెచ్ మరియు పూర్వ స్థల వివరాలను పరిశీలించి ప్రస్తుత పరిస్థితిని క్లారిటీగా ప్రజలకు తెలియజేయాలని వినతి ఇలాంటి ప్రభుత్వ భూములపై భవిష్యత్తులో ఏ విధమైన అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు జరగకుండా కఠినంగా పర్యవేక్షణ చేపట్టాలి. ఈ సమస్యపై మీ కార్యాలయం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలోమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్ ఎన్ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృతేజ. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుబ్బ శ్రీకాంత్. మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్ ఎన్ ఎస్ యు వై నాయకులు సంపత్. వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి మండిపల్లితో శ్రీరామ్ చినబాబుది ప్రత్యేక అనుబంధం

### - శ్రీరామ్ చినబాబు ఇంట సందడి చేసిన రాంప్రసాద్ రెడ్డి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాష్ట్రరోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబుకి ప్రత్యేక అనుబంధం ఉంది.ఈ నేపథ్యంలో గురువారం మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఇందులో భాగంగా శ్రీరామ్ చినబాబు మంత్రికి ఘనస్వాగతం పలికి తన నివాసానికి ఆహ్వానించారు. నీరుగట్టువారి పల్లెలోని చినబాబు నివాశానికి వెళ్లి కుటుంబ సభ్యులను మంత్రి ఎంతో ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎంతో సమర్థవంతమైన నాయకుడన్నారు.జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూ సీఎం చంద్రబాబు వద్ద ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.ఆయన కలయిక తనకు ఎప్పుడు ప్రత్యేకమేనని వెల్లడించారు.అనంతరం పలువురు టిడిపి నాయకులను మంత్రికి పరిచయం చేశారు.ఈ కార్యక్రమంలో యోగేశ్వర్ బాబు (పెదబాబు),సీడ్ మల్లికార్జున నాయుడు, బిజెపి యువ నాయకుడు శ్రీకాంత్,మాజీ కౌన్సిలర్ నాగరాజు,యోగ భోగేశ్వరస్వామి ఆలయం చైర్మన్ కొప్పల వెంకటరమణ,పసుపులేటి వరప్రసాద్,బండి అమర పెద్దఎత్తున టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# సైబర్ దాడులను గుర్తించడంలో డీప్ లెర్నింగ్ మోడల్స్ కీలకం

- మిట్స్ యూనివర్శిటీలో అతిథి ఉపన్యాసం
- హాజరైన ఆల్ఫా డేటా సీనియర్ నెటవర్క్ అండ్ సెక్యూరిటీ లీడ్ సప్తగిరి ఏలుమలై



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** సమీపంలోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం వారు (డీప్ లెర్నింగ్ మోడల్స్ ఫర్ ప్రిడిక్టివ్ సైబర్ థ్రెట్ ఇంటెలిజెన్స్) అనే అంశంపై శుక్రవారం అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సప్తగిరి ఏలుమలై, సీనియర్ నెటవర్క్ అండ్ సెక్యూరిటీ లీడ్,ఆల్ఫా డేటాఎల్.ఎల్.సి,అబుదాభి,యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ రంగంలో పెరుగుతున్న ముప్పులను ముందస్తుగా గుర్తించడంలో డీప్ లెర్నింగ్ మోడల్స్ యొక్క ప్రాముఖ్యతను తెలిపారు.ఆధునిక సైబర్ దాడులు క్రమంగా సమస్యాత్మకంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న భద్రతా ప్రమాణాలు మాత్రమే సరిపోవని,సమస్యలను ముందుగా గ్రహించగలిగే మేధస్సు కోసం డీప్ లెర్నింగ్ మోడల్స్ కీలకమని తెలిపారు. న్యూరల్ నెట్‌వర్క్‌లు,ఎల్.ఎస్.టీ.ఎం,సీఎన్ఎన్,ట్రాన్స్‌ఫార్మర్ మోడల్స్ వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి,దాడులను ముందే అంచనావేసి భద్రతను పెంపొందిచవచ్చు నన్నారు. ఈసాంకేతికతలుక్రమబద్ధమైనడేటాను సమర్థవంతంగా విశ్లేషించడానికి మరియు అంచనా వేయడానికి రూపొందించబడిందని,దీని సహాయంతో నెట్‌వర్క్ ట్రాఫిక్‌లో కనిపించే నమూనాలు, అసాధారణ ప్రవర్తనలు,కొత్తగా ఉద్భవించే సైబర్ ముప్పులను గుర్తించడం చాలా సులభమవుతుందన్నారు. కంప్యూటర్, మొబైల్, అప్లికేషన్‌లలో ఉన్న భద్రతా లోపాలను గుర్తించి హ్యాకర్లు దాడి చేయకుండా ఉండేందుకు యాంటీ వైరస్,ఫైర్వాల్ సాఫ్ట్‌వేర్‌లను మరియు పాస్వర్డులను క్రమం తప్పకుండా అప్డేట్ చేయడం ద్వారా సైబర్ దాడులను అరికట్టవచ్చునన్నారు.విద్యర్థులు సైబర్ సెక్యూరిటీ రంగంలో పరిశోధనాత్మక ఆలోచనలనుఅభివృద్ధి చేసుకోవాలని,ఇటువంటి ఆధునిక సాంకేతిక శిక్షణలు వారి భవిష్యత్తు కెరీర్‌కు ఎంతో దోహదంచేస్తాయన్నారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ ఎస్.పద్మ,కో-ఆర్డినేటర్స్ వి.శివరామన్, ఎన్.గీతాంజలి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కలిసిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీ నివాసులు

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నందు మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అనంతరం కోడూరు నియోజకవర్గం లో జరుగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మరియు నిన్నటి రోజునవిజయవంతమైనర్యాలీ గురించి అడిగి తెలుసుకుని వైఎస్ఆర్సిపిరాష్ట్రఅధికారప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీశాసనసభ్యులుకొరముట్లశ్రీనివాసులుని అభినందించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి.



# డబ్ల్యూహెచ్ ఆర్సీ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరుకి చెందిన టిడిపి డబ్ల్యూ హెచ్ ఆర్ సి ఆంధ్ర మహిళా విభాగం అధ్యక్షురాలు సయ్యద్ మెహతాజ్ బేగం రాజంపేట నియోజకవర్గంలో నవంబర్14వ తేదీ శుక్రవారం బాలల దినోత్సవం పురస్కరించుకొని నందలూరు మండలంలో బాలల దినోత్సవ వేడుకలను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఎంజెపి ఎపిబిసి డబ్ల్యూ ఆర్ స్కూల్ , జూనియర్ కాలేజ్ గర్ల్స్, గొబ్బిళ్ళ అక్షర స్కూల్‌లో కార్యక్రమాలు వరుసగా నిర్వహించారు. వారు పిల్లల్లో ఉన్న ప్రతిభను వెలుగులోకి తీసుకువస్తూ మెడల్స్, మోమెంటోస్, సర్టిఫికేట్స్‌ప్రదానం చేసి విద్యార్థినులను సత్కరించారు.అతిథుల ప్రసంగాలు విద్యార్థులలోకొత్తఉత్సాహం నింపాయి. అనంతరం సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ ప్రతి బాలికస్వప్నంనిజం కావాలి. వారికి విద్యతో పాటు స్ఫూర్తి, ప్రోత్సాహం, సమాన హక్కులు కల్పించడం సమాజం యొక్క బాధ్యత అని తెలిపారు.అదే విధంగా డబ్ల్యూ హెచ్ ఆర్సీ చేపడుతున్న మానవ హక్కుల అవగాహన కార్యక్రమాలు, బాలిక విద్య, భద్రత పై సంస్థ కట్టుబాటును వివరించారు.డబ్ల్యూ హెచ్ ఆర్సీ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్ కూడా ఇరువురు స్కూల్స్‌లో విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూపిల్లల విద్యలో పెట్టిన ప్రతి నిమిషం, ప్రతి రూపాయి దేశ భవిష్యత్తుకు పెట్టుబడి. వారి హక్కులను రక్షించే బాధ్యత మనందరిదే అని పేర్కొన్నారు. డబ్ల్యూ హెచ్ ఆర్సీ టీమ్, స్కూల్ నిర్వాహకుల పాత్ర ప్రశంసనీయం అని అన్నారు.ఈ కార్యక్రమాల్లో డబ్ల్యూ హెచ్ ఆర్సీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జుల్ఫికర్,రాయలసీమ జోన్ ఎడ్యుకేషన్ సెల్ ప్రెసిడెంట్ వరప్రసాద్, స్టేట్ సెక్రెటరీ రవితేజపాల్గొని విద్యార్థినులను అభినందించారు.ఇరువురుస్కూల్‌ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినుల సహకారంతో వేడుకలు ఆహ్లాదకరంగా జరిగాయి. పిల్లలే రేపటి భారత నిర్మాతలు వారి కలలకు రెక్కలు ఇవ్వడం డబ్ల్యూ హెచ్ ఆర్సీ ధ్యేయం అని తెలిపారు.



# "శ్రీ శివపార్వతి హైస్కూల్‌లో పిల్లల దినోత్సవ వేడుకలు"



**పుల్లంపేట,మేజర్‌న్యూస్:** పుల్లంపేట మండల కేంద్రంలో శ్రీ శివపార్వతి హైస్కూల్ నందు మన దేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ 136వ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలు పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. పాఠశాల కరస్పాండెంట్ సోము. బాలాజీ బాబు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి మాల వేసి, జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాలాజీ బాబు మాట్లాడుతూ, విద్యార్థులు ప్రాథమిక తరగతులలో క్రమశిక్షణతో, విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తే ఉన్నత స్థాయిలో ఉంటారని తెలిపారు. తర్వాత పాఠశాల అకాడమిక్ డీన్ సోము నిత్యానంద మాట్లాడుతూ నెహ్రూ చాటి చెప్పిన అడుగుజాడల్లోనే పిల్లలకు స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్యం అనే అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని, చదువుతో పాటు క్రమశిక్షణ మరియు దేశభక్తిని నేర్పిస్తున్నామని చెప్పారు. చివరిగా పాఠశాల ప్రిన్సిపాల్ రవి మాట్లాడుతూ పిల్లల దినోత్సవమును, నెహ్రూగారి పుట్టినరోజునఎందుకు జరుపుకుంటారో విద్యార్థిని, విద్యార్థులకు సవివరముగా తెలియజేశారు. నెహ్రూ చెప్పిన " నేటి బాలలే రేపటి రేపటి పౌరులు" అనే అంశాన్ని పిల్లలకు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పిల్లల దినోత్సవము గురించి చాలా చక్కగా మాట్లాడారు. అనంతరం పిల్లలకు వ్యాస రచన, డ్రాయింగ్ మరియు ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను పాఠశాల యాజమాన్యం ద్వారా బహుకరించడంజరిగింది.చివరిగా కొన్ని సాంస్కృతికకార్యక్రమాలతోఈకార్యక్రమాన్ని ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ సోము. బాలాజీ బాబు , అకాడమిక్ డీన్ సోము. నిత్యానంద , పాఠశాల ఇంచార్జి సోము. సాయి రూపేష్ మరియు శశికళ, పాఠశాల ప్రిన్సిపాల్ రవి మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఎస్ ఎల్ ఎన్. రావు, అస్గర్ అలి, గీత, మౌలాని, శివ నారాయణ, నందిని, బేబీ వనజ, శ్రీలత, రాజేశ్వరి, అనిత, పవిత్ర, రుక్సాన, జ్యోతి, డి ఎల్ ఎన్. రావు. తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** వైయస్సార్ స్పోర్ట్స్ స్కూల్ కడప జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 19 ,బాయ్స్ అండ్ గర్ల్స్ హాకీ జిల్లా స్థాయి సెలక్షన్స్‌లో మోడల్ స్కూల్ విద్యార్థులు పి హర్షిత సెకండ్ ఇయర్ సిఇసి, సి. జాస్మిన్ టెన్త్ క్లాస్, రిషిత్ వర్మ వర్మ టెన్త్ క్లాస్, నక్కపల్లి వైజాగ్‌లో నవంబర్ 22 నుంచి 24 వరకుజరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఎంపిక పట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లీలా శ్రీహరి ఫిజికల్ డైరెక్టర్ ఈ నీలకంఠరావు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.



# ప్రత్యూష హైస్కూల్లో ఘనంగా నిర్వహించిన బాలల దినోత్సవం



**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా ఈరోజు శ్రీ ప్రత్యూష హైస్కూల్‌లో భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిల్లలు ఫ్యాషనబుల్ వస్త్రాలు ధరించి హాజరయ్యారు.ప్రిన్సిపాల్ టీవీరాజశేఖర్,హెడ్మాస్టర్ గంజి సుబ్బ నరసింహులు ఇన్చార్జులు నూకల రాధ , వాకచర్ల రవీంద్రబాబు లు నెహ్రూ గురించి ఆయనగొప్పతనంగురించివివరించారు.పిల్లలునృత్య ప్రదర్శనతో అలరించారు. దేశభక్తి గేయాలను ఆలపించారు. పిల్లలకు తీపి మిఠాయిలు, బిస్కెట్లు పంచారు.ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు రెడ్డిచర్ల వాసుదేవరాజు, సరళమ్మ, రహిమాన్ , మేరువ సురేష్, ప్రసన్న, బొడిచర్ల కృష్ణ, నాగలక్ష్మి, బాబి, రెడ్డమ్మ, నీలవేణి, నందిని, దివ్య, శ్రావణి, రజిని, నిషిత మొదలగు వారు పాల్గొన్నారు.

# సిద్ధార్థ ప్రాపర్టీస్ కన్సల్టింగ్ రియల్ ఎస్టేట్ అండ్ లీగల్ అడ్వైజరీ ఆఫీస్ ప్రారంభోత్సవం

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని బొజ్జవారిపల్లె ఉపసర్పంచ్ దాడిశెట్టి సిద్దు రాయల్ నూతన సిద్ధార్థ ప్రాపర్టీస్ కన్సల్టింగ్ రియల్ ఎస్టేట్ అండ్ లీగల్ అడ్వైజరీ ఆఫీస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపిన వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ మాదినేని వెంకట్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర, సిద్దయ్య,డీవీ రమణ, వార్డ్ మెంబెర్ కరిముల్లా ఆజాద్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com



# నేటి బాలలే రేపటి భావి భారత నిర్మాతలు

– స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి హైమావతి



**సంబేపల్లి మేజర్‌న్యూస్** : నేటి బాలలే రేపటి భావి భారత నిర్మాతలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారిక ప్రాజెక్ట్ డైరెక్టర్ హైమా వతి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దేవపట్ల వద్ద గల బాలయోగి గురుకుల విద్యాలయం నందు బాలల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు . నెహ్రూ చిత్రపటానికి పూల మాలవేసి అంజలి ఘటించారు .ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏటా బాలల దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. చాచా నెహ్రూకు పిల్లలంటే చాలా ప్రేమ అభిమానమని సురక్షితమైన సంతోషకరమైన భవిష్యత్తును పిల్లలకు ఇవ్వాలని అందుకోసమే ప్రతి ఏటా నెహ్రూ పుట్టినరోజు నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకుంటామని తెలియజేశారు. ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. జీవితంలో ఏదో ఒకటి సాధించాలనే తపన, గోల్ నిర్దేశించుకుని అందుకోసం కృషి చేయాలన్నారు. అంతర్జాతీయ దత్తత మాస ఉత్సవం సందర్భంగా ప్రతి బిడ్డకు కుటుంబం ఉండటం హక్కు అని దత్తత అనేది ప్రేమతో కూడిన సామాజిక బాధ్యత అన్నారు. చట్టపరమైన దత్తత సరైన మార్గమని తెలిపారు. ప్రతి బిడ్డ ముఖ్యం భవిష్యత్తును నిర్మిద్దాం అడ్డంకులతో కాదు పూర్తి సంరక్షణతో దత్తతను బలోపేతం చేద్దామన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను గుర్తించి వారికి సహాయ పడదామని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ బాలలకు గల హక్కులపై అవగాహన కల్పించారు. మొబైల్ వాడడం ద్వారా యువత పెడదారి పడుతోందని అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించు కోవాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు.





బాల్యవివాహాలను నివారించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత అవసర మన్నారు. బాల బాలికలకు రక్షణ సమస్యలు ఎదురైనప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 1098 లేదా112 సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఓ ఉదయశ్రీ, విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ మధుమతి, గుడ్ నైబర్స్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, ఏఎస్ఐ నాగమణి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఆదర్శ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు : సంబేపల్లి ఆదర్శ పాఠశాల లో బాలల దినోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి అంజలి కట్టించారు. భారత తొలి ప్రధాని ప్రపంచ శాంతి దూతబాలలచాచాజీ నెహ్రూ అని ఆయన జయంతి సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకోవడం ఆనందించదగ్గవిషయంఅన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తపస్య పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు



**కలికిరి మేజర్‌న్యూస్:**కలికిరి కే రెడ్డివారిపల్లి నందు గల తపస్య పాఠశాలలో బాలల దినోత్సవ సంబరాలను పాఠశాల కరస్పాండెంట్ ఎం రామాంజ నేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"నవంబర్ 14 వచ్చింది బాలలకు బోలెడు సందడి తెచ్చింది" అని అభివర్ణించారు. మన భారత తొలి ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవం జరుపుకోవడం మన ఆనవాయితీగా ప్రభుత్వం గుర్తించిందని ఉపాధ్యాయులు విద్యార్థులు నెహ్రూ గురించి చక్కటి ఉపన్యాసాలతో పాఠశాల మారుమోగింది. నెహ్రూ చిత్రపటానికి పూజలు జరిపించినెహ్రూ గొప్పతనాన్ని చాటి చెప్పారు. విద్యార్థులు బాలల దినోత్సవం సందర్భంగాసాంస్కృతిక కార్యక్రమాలతో అల్లరించారు. పలువురు విద్యార్థులు నెహ్రూ వేషధారణలో వచ్చి ఆయన గొప్పతనం గురించి తెలియజేశారు. పాఠశాలలోఆటలుఆడించివిజేతలకుబహుమతులు ప్రధానం చేశారు. చివరిగా విద్యార్థులందరికీ మిఠాయిలు పంచి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జియం శివప్రసాద్ మాధవి ప్రేమలత ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## డైట్‌లో ఘనంగా బాలల దినోత్సవం



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్వర్గీయ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా నిర్వహించే బాలల దినోత్సవాన్ని రాయచోటి లోని డైట్ నందు శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం తెలిపారు. మొదట జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి డిఈఓ అధ్యాపక బృందంతో కలిసి పూలమాలలు వేసి ఆయన చేసినసేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ బాలల హక్కులు, విద్య, పిల్లల సంక్షేమం గురించి అవగాహన పెంచడానికి భారతదేశంలో బాలల దినోత్సవాన్ని జరుపు కోవాలని జరుగుతోందన్నారు. నాణ్యమైనచదువులద్వారానే మానవాభివృద్ధి తద్వారా దేశాభివృద్ధి సాధ్యమవుతుంద న్నారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వకృత్వ పోటీలలో గెలుపొందిన ఛాత్రోపాధ్యాయులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైట్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ మడితాటి నరసింహారెడ్డి, అధ్యాపకులు, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.



# నేటి చిన్నారులే రేపటి భారత నిర్మాణ శిల్పులు

– బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వైఎస్‌ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:**
బాలలే దేశ భవిష్యత్తు, వారి అభ్యున్నతే సమాజ ఉజ్వలతకు ప్రతిబింబమని వైఎస్‌ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ భారత స్వాతంత్ర్య పోరాటంలోనే కాదు, స్వాతంత్ర్యానంతర దేశ నిర్మాణంలోనూ అత్యున్నత దార్శనికత చూపి ఆధునిక భారతానికి పునాదులు వేశారని ఆయన పేర్కొన్నారు. నెహ్రూ ప్రతిపాదించిన మానవతా విలువలు, విజ్ఞాన దృక్పథం, చిన్నారులపై అపార ప్రేమ దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించాయని గుర్తుచేశారు. బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక నిర్మూలన, బాలల సంపూర్ణ వికాసం ప్రతి పౌరుడి బాధ్యత అని, చిన్నా రులకు అందించే అత్యుత్తమ పెట్టుబడి విద్యేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యా విప్లవానికి గత వైఎస్ జగన్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకువచ్చిందని ఆయన వివరించారు. అమ్మఒడి,విద్యా దీవెన, వసతిదీవెన, విద్యాకానుక, గోరుముద్ద, ఇంగ్లీషు మీడియాలో బోధన, నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చి నాణ్యమైన విద్య అందించే దిశగా గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అద్భుత ఫలితాలుసాధించిందన్నారు. విద్యారంగ బలోపేతమే భావితరాల భద్రమైన భవిష్యత్తుకు పునాది అవుతుందని, ఈ దిశగా సమాజం మొత్తం కలసి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కల్మషం లేని మనస్సు..చిరునవ్వుల తేజస్సు చిన్నారుల సొంతమని,పసిమొగ్గలబంగారు భవిష్యత్తు వెలుగు మయం కావాలని, ఆకాంక్షిస్తూ గడికోట శ్రీకాంత్ రెడ్డి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



## ఆర్థిక మార్కెట్లపై అవగాహన పెంపుదలకు అన్నమాచార్య యూనివర్సిటీలో ప్రత్యేక కార్యక్రమం





**రాజంపేట,మేజర్‌న్యూస్** : అన్నమాచార్య యూనివర్సిటీ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో“ఆర్థికమార్కెట్ల అవగాహన: సెక్యూరిటీలు, స్టాక్స్ మరియు మ్యూచువల్ ఫండ్లు” అనే అంశంపై శుక్రవారం ఉదయం అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆక్సిస్ సెక్యూరిటీస్, కడప క్లస్టర్ మేనేజర్ శ్రీ సి. శివ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత గ్లోబల్ వ్యాపార వ్యవస్థలో ఆర్థిక సాక్షరత యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను వివరించారు. సెక్యూరిటీ మార్కెట్ల నిర్మాణం, స్టాక్ మార్కెట్ల పని విధానం, డీమాట్ అకౌంట్ ప్రాసెస్, బ్రోకర్ పాత్ర వంటి అంశాలను ఉదాహరణలతో స్పష్టంగా వివరించారు. స్టాక్ ధరలు డిమాండ్ –సప్లై, సంస్థ పనితీరు మార్కెట్ పరిస్థితుల ప్రభావంతో ఎలా మారుతాయో ప్రాక్టికల్ కేసుల ద్వారా విశదీకరించారు. మ్యూచువల్ ఫండ్ల రకాలు, వాటి ప్రయోజనాలు, ద్వారా చిన్న మొత్తాలతో కూడ దీర్ఘకాలికంగా సంపద సృష్టించుకునే అవకాశాలపై కూడా అవగాహన కల్పించారు. పెట్టుబడులలో రిస్క్ అసెస్‌మెంట్, డైవర్సిఫికేషన్, ఆర్థిక క్రమశిక్షణ దీర్ఘకాల వ్యూహరచనపై పలు కీలక సూచనలు అందించారు. విద్యార్థులు డీమాట్ అకౌంట్లు, ట్రేడింగ్ ప్లాట్‌ఫార్ములు మరియు మార్కెట్ రిస్కులపై ప్రశ్నలు అడిగి చురుకుగా పాల్గొన్నారు. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి డా. టి. నవనీత మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ విద్యా ర్థులకు ఆర్థిక అవగాహన అత్యవసరమని, పెట్టుబడి అవకాశాలు రిస్క్ మేనేజ్‌మెంట్‌పై జ్ఞానం కలిగి ఉండటం భవిష్యత్‌మేనేజర్లనిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఆర్థిక ప్రపం చంపై విలువైన సమాచారం అందించినందుకు రిసోర్స్ పర్సన్ శ్రీ సి. శివకు విభాగాధిపతి,అధ్యాపకులు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ఈ జ్ఞానాన్ని తమ వ్యక్తిగత వృత్తిజీవితాలలో ఉపయోగించుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో బిజినెస్ అడ్మిన్ట్రేషన్ విభాగ అధ్యాపక బృందం, రాజంపేట ఆక్సిస్ బ్యాంక్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి, మాక్స్ ఇన్సూరెన్స్ సేల్స్ హెడ్ వెంకట్, ఎంబీఏ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా గ్రంథాలయంలో బాలల దినోత్సవం

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం గ్రంథాలయ అధికారి జిలాని భాష ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 14 మన దేశ దివంగత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఆయన దేశ స్వాతంత్రానికి చేసిన పోరాటం, నవభారత నిర్మాణంలో ఆయన పాత్ర, దేశాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.



# దీపాల అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన భద్రకాళి

### భద్రకాళికి విశేష పూజలు నిర్వహించిన మహిళలు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** మండల కేంద్రం లోని పాత చిట్వేలి కోటలో వెలసిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి, ఆలయం లో శుక్రవారం, పంచామృతాభిషేకం అమ్మవారికి విశేష మంగళకర పూజలు నిర్వహించారు. దీపాల అలంకరణ నడుమ అమ్మవారికి భక్తులు వడి బియ్యం అందజేశారు. భద్రకాళి అమ్మవారి నడుముకు వడి బియ్యం కట్టి భక్తులు మొక్కలు తెచ్చుకున్నారు. విశేషంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి అమ్మవారి ఎదుట నిలిచి అమ్మకు హారతులు అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు అమ్మవారి మహా మంగళహారతి అనంతరం తీర్థప్రసాదాల వినియోగాన్ని భక్తులకు అందజేశారు.

## బావికాడిపల్లె హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని బావికాడిపల్లి హైస్కూల్ నందు శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. హెచ్ఎం జి. వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ మన దేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా భారతదేశమంతా బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. పండిట్ నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టమని ప్రధానమంత్రి హోదాలో పని చేస్తూ కూడా ప్రతిరోజు బాలల కోసం సమయాన్ని వెచ్చించేవాడని తెలిపారు. అందుకే ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. నేటి బాలలే రేపటి మన దేశానికి ఉత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామిరెడ్డి, మోహన కృష్ణ,వేణుగోపాల్ రాజు, మనోహర్, సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, గంగాధర్, రవిచంద్ర,పాఠశాల బోధనేతర సిబ్బంది జయచంద్ర నాయుడు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేట మండలం, కుప్పవారిపల్లి: స్వర్గీయ కోనంకి కృష్ణమూర్తి నాలుగవ వర్ధంతి పురస్కరించుకొని, అమరా హాస్పిటల్ ఆధ్వర్యంలోశుక్రవారంనిర్వహించినఉచిత వైద్య శిబిరం ఘన విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరంలో కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్ విభాగాలకుచెందిననిపుణులుప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. గ్రామస్తుల నుండి అపారమైన స్పందన లభించగా, అత్యధిక సంఖ్యలో ప్రజలుహాజరైవైద్యసేవలనుపొందారు. శిబిరాన్ని కోనంకి జగదీష్ ఆధ్వర్యంలో, స్వర్గీయ కృష్ణమూర్తి జ్ఞాపకార్థం ప్రత్యేకంగా నిర్వహించారు. గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది అందరూ కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రజలకు ఆరోగ్యంపై అవగాహనకల్పిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# సిహెచ్ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

- కె ఎస్ అగ్రహారం సంగాదేవి కాలనీ పాఠశాల పిల్లలకు మిఠాయిల పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమం
- త్వరలో బడి పిల్లల తాగునీటి వసతి కొరకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం సంస్థ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి
- ఫుడ్ బ్యాంక్ వద్ద పారిశుద్ధ కార్మికులకు పండ్లు పంపిణీ చేసిన సభ్యులు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** బాలల దినోత్సవం, జవహర్ లాల్ నెహ్రూ, జయంతి పురస్కరించుకుని శుక్రవారం, చిట్వేలి మండలం కే.ఎస్ అగ్రహారం సంగాదేవి, కాలనీ ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రంలో 'చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ' సేవా సంస్థ సభ్యులు పాల్గొని భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ, పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, తరువాత సుమారు 40 మంది విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి, పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సిహెచ్ఎస్ సంస్థ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, త్వరలో శుద్ధినీటి యంత్రాలను పాఠశాలల్లో ఏర్పాటు చేస్తామని వెల్లడించారు, సంస్థ కార్యదర్శి గాడి ఇంతియాజ్ అహ్మద్ ,బాలల దినోత్సవం ఉద్దేశించిమాట్లాడుతూ, మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14 న బాలల దినోత్సవం జరుపుకుంటాము. భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున ఈ ఉత్సవం జరుగుతుంది. నెహ్రూకి పిలల్లలతో వున్న అనుబంధాన్ని తెలియజేస్తూ.. ఈ 'చిల్డ్రన్స్ డే' జరుపుకుంటాం. చిన్న పిల్లల కల్మషం లేని మనసు వారి ఆలోచనలు నెహ్రూకి ఎంతో ఇష్టం. అందుకే వీలున్నప్పుడల్లా పిల్లలతో గడపడానికి ఆయన ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారు. నేటి బాలలే రేపటి మన దేశ భవిష్యత్తు బలంగా నమ్మేవారు. పిల్లల కోసం ఏదైనా చేయాలి అని నిరంతరం తపిస్తూ ఉండేవారు. ఈ క్రమంలోనే ప్రత్యేకంగా పిల్లల కోసం చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీని ప్రారంభించారు. భారతదేశంలోని పిల్లల అభివృద్ధికి అలాగే సంక్షేమానికి ఎంతో కృషి చేశారు. అందుకే ఆయన పుట్టిన రోజు అయిన నవంబర్ 14వ తేదీన మనం బాలల దినోత్సవంగా జరుపుకుంటూ ఉన్నాం. అలాంటి వారి త్యాగాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నతశిఖరాలనుసాధించిసమాజాభివృద్ధికి తోడ్పడాలనిఉపదేశించారు. జాయింట్ సెక్రెటరీ అలిశెట్టి పెంచలయ్య మాట్లాడుతూ గతంలో సంగాదేవి కాలనీపాఠశాలఅభివృద్ధికిసొంత నిధులు సి. హెచ్. ఎస్ సంస్థ సహకారంతో సుమారు మూడు లక్షల రూపాయలు ఖర్చు పెట్టామని, త్వరలో చిన్న పిల్లలకుతాగునీటి వసతి కొరకు వాటర్ వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలఅభివృద్ధికి సి. హెచ్. ఎస్ సంస్థ చేస్తున్న సేవలను పాఠశాలఉపాధ్యాయులు ,గ్రామస్తులు



అభిన ందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయుడు బొంతల సతీష్ ,పాఠశాల తల్లి దండ్రుల కమిటీ చైర్మన్ రేణుకా దేవి, సిహెచ్ఎస్ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంపొందించే నిలయాలు

### - ఎంఈఓ రాజగోపాల్,డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణ స్పష్టం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలతో సమానమని మదనపల్లి మండల విద్యాశాఖ అధికారి - 2 రాజగోపాల్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణలు పాల్గొన్నారు. శుక్రవారం పట్టణంలోని గొల్లపల్లి సర్కిల్ నందు గల ప్రధాన శాఖ గ్రంథాలయం నందు 58వ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఎంఈఓ -2 రాజగోపాల్,డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణ,వై.ఎస్ మునిరత్నం,ప్రముఖ మోటివేటివ్ స్పెషలిస్ట్ రామ్మూర్తి,లింగాల యుగంధర్ ఆచారి, విశ్రాంత ఆంగ్ల ఉపాధ్యాయుడు రెడ్డెప్ప,రామ్మోహన్ నాయుడు,శారద,నిషారాణి,డాన్స్ టీచర్ లావణ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పంచే నిలయాలన్నారు. గ్రంథాలయాల్లో విద్యా ఉద్యోగాలకు సంబంధించిన పుస్తకాలతో పాటు సమాజ శ్రేయస్సుకు దోహదపడే పుస్తకాలు లభిస్తాయన్నారు. ముఖ్యంగా ఫ్రెంచ్ విప్లవం కాలంలో ఎందరో మహాకవులు అనేక పుస్తకాలు రచించారని,ఆనాటి రష్యా చక్రవర్తి లెనిన్ అనేక గ్రంథాలు రచించారని,భారతీయ కవులు రచించిన అద్భుత రచనలతోపాటు ఇతిహాసాలు,రామాయణ మహాభారతం గ్రంధాలు వంటి పుస్తకాలు చదివితే తమ జ్ఞానాన్ని మెరుగు పరుచుకోవచ్చు నన్నారు. అనంతరం గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి మాట్లాడుతూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ప్రతిరోజు గ్రంథాలయాల ఆవశ్యకతపై విద్యార్థులు,పాఠకులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించి గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు రోజున బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది జయమ్మ,బాలికలజూనియర్ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా సీనియర్ సిటిజన్లసంక్షేమానికిఅహర్నిశలు కృషిచేస్తూ,సమాజ సేవలో తమవంతు పాత్ర పోషిస్తున్న సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ,ధనలక్ష్మి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు.



# కార్తీకమాస వనభోజన ఆత్మీయ బలిజసమావేశానికి ఏర్పాట్లు

### వనభోజనాలు ఏర్పాటు చేస్తున్న రాజు కుంట,ఎంపీటీసీ నాగార్జున ,సర్పంచ్ నరసింహ

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** వారిద్దరూ ఎందరికో స్ఫూర్తి ఈ చేత్తో చేసిన సహకారం మరో చెయ్యికి తెలవకుండా చేయాలన్నదే వారి సంకల్పం సాయం అంటే చెప్పి చేసేది కాదని వారి నమ్మకం. వారిద్దరూ ఎవరనుకుంటున్నారా చిట్వేలి మండలం పరిధిలో రాజు కుంట, సర్పంచ్ నరసింహ, ఎంపీటీసీ నాన బాల నాగార్జున, రైల్వే కోడూరులో అత్యంత భారీగా ఏర్పాట్లు చేస్తున్న నాలుగోవ బలిజ వనభోజన ఆత్మీయ సమావేశ నికి విందు భోజనాలు ఏర్పాటుకు వారిద్దరు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ నెల 16వ తేదీ ఆదివారం, రైల్వే కోడూరు నియోజకవర్గ హెడ్ క్వార్టర్‌లో జరుగుతున్న ఈ భారీ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేస్తున్న బలిజ కాపు ఒంటరి తెలగా మున్నూరు కాపు, తూర్పు కాపులు, పిలవబడే వారందరూ బలిజ వనభోజన ఆత్మీయ సమావేశానికి ఆహ్వానితులయ్యారు. రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన బలిజ ,కుల పెద్దలు చక చకా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వనభోజనాలు జరుపుకోవడం నాలుగోవ సంవత్సరాన్ని పురస్కరించుకుని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా చిట్వేలి మండలానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు రాజ్ కుంట సర్పంచ్ గుత్తి నరసింహ, ఎంపీటీసీ నానబాల నాగార్జున, వచ్చే అతిరథ మహారథులకు బలిజ, కుటుంబ సభ్యులకు తేనెటి విందు భోజనాలు ఏర్పాటుకు పూను కున్నారు. ఈ కార్యక్రమమనే కాదు వారిద్దరు సేవా కార్యక్రమాల్లో కులమతాలకు అతీతంగా కూడా వారు సేవలందించే విషయంలో ముందు ఉండడం అది ప్రజలుగుర్తుపెట్టుకుని వారినీ ఆదరిస్తారు. అందలమెక్కిస్తారు. చిట్వేలి మండలం నుండి కూడా భారీ ఎత్తునబలిజకులపెద్దలు మహిళలు అధిక సంఖ్యలో వెళుతున్నట్లు చిట్వేలి మండలానికి చెందిన ఆ జాతి పెద్దలు వెల్లడించారు. అన్ని దానాలు లేక కళ్ళఅన్నదానం మిన్న అన్న మాట తప్పకుండా ఏర్పాట్లలో వారి మిత్రబృందంతో కలిసి భోజనం ఏర్పాట్లలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా విందు భోజనాలు ఉండాలన్న లక్ష్యాన్ని తీసుకుని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆత్మీయ సమావేశంలో అందరి కలయికతో రాబోవు రోజుల్లో బలిజలు



కలిసి ఏ కార్యక్రమం ఏర్పాటు చేసిన ఏ విధానాన్ని ఎంచుకున్న ఏకతాటిపై తీసుకువచ్చే విధంగా ఉండాలన్నది రాజకీయ కురువృద్ధుల లక్ష్యంగా ఆత్మీయ సమావేశం వనభోజన కార్యక్రమంలో ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జాతి కుటుంబసభ్యులందరినీవారు కృతజ్ఞులై ఆహ్వానించారు. ఇప్పటికే కార్యక్రమం ఏర్పాటు చేస్తున్న వద్ద భోజనం ఏర్పాట్లలో చిట్వేలి నుండి వారి మిత్రబృందం దగ్గరుండి ఏర్పాట్లు చేస్తున్నారు.

# వెలుగు ప్రత్యేక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

– ఆకట్టుకున్న వందేమాతరం గీతం 150 వసంతాల వేడుకలు




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాలలో వందేమాతరం గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ లీనా కుమారి,సిబ్బంది,పిల్లలు వందేమాతరం గీతం ఆలపించారు.వందేమాతరం అంటే తల్లిని నమస్కరిస్తున్నాననే నినాదంతో పట్టణ కూడలిలో ర్యాలీ నిర్వహించి వందేమాతరం గీతం ఆలపించి ప్రజలకు దాని గొప్పతనాన్ని తెలియజేశారు. అలాగేభారత దేశ మొదటి ప్రధాన మంత్రి స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు.అలాగే నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వెలుగు సిబ్బంది రాధమ్మ,వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారిలు మాట్లాడుతూ చాచా నెహ్రూకి పిల్లలు గులాబీలు అంటే చాలా ఇష్టం, అందువల్ల నెహ్రూ జన్మదినాన్ని ప్రతి సంవత్సరం బాలలదినోత్సవంగాజరుపు కుంటున్నామని తెలిపారు.ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం అనేది అందమైనది,అద్భుత మైనదని తెలి పారు.ప్రతి ఒక్కరు కోరుకునేది,మళ్ళీ తిరిగిరానిదని బాల్యమని తెలిపారు.పిల్లందరికి బాలల దినోత్సవం శుభాకాంక్షలుతెలిపారు.వెలుగుదివ్యాంగులు నృత్య ప్రదర్శన చేసిఅందరిని అలరించారు.ఈ కార్యక్రమం లో వెలుగుసెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి, వార్డెన్ఎం.స్వీటీసిబ్బంది,చిన్నారులు పాల్గొన్నారు.

# మాజీ సిఎంను మర్యాద పూర్వకంగా కలిసిన జడ్పీటీసీ, యూత్ సెక్రటరీ దమ్ము రఘు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని ఉర్లగడ్డ పోడు గ్రామానికి చెందిన రఘుకు అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి యూత్సెక్రటరీగాదమ్ము రఘుకు పదవి బాధ్యతలు అప్పగించినందుకు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైయస్సార్ సిపి అధ్య క్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజక వర్గంలోని పలు రకాల సమస్యలు గురించి తెలి పారు. ఆయన సమస్యలు తొందరగా తొలుగుతాయిని సమాధానం ఇచ్చారని అన్నారు. అదేవిధంగా స్థానిక మండలం జెడ్పీటీసీ పొలెంకోటరత్నమ్మచంద్రవారితో పాటు జగన్మోహన్ రెడ్డిని కలిసి వారి సమస్యలను చెప్పారు ఆయనసమాధానంఇస్తూ రానున్న రోజుల్లో మనకు మంచి రోజులు వస్తాయని తెలిపారని అన్నారు. జడ్పిటిసి రత్నమ్మ తో పాటు గిరిజన నాయకులు పొలింకోట చంద్రయ్య, చందు వెంకటరెడ్డి నాయకులుకార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రారంభమైన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

– హాజరైన ఎంపిడీఓ గంగయ్య,ఎంఈఓ ద్వారకనాథ్



**కురబలకోట,మేజర్న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కురబలకోట శాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారి చంద్రశేఖర్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపిడిఓ గంగయ్య,ఎంఈఓ ద్వారకనాథ్ మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ఇంద్రాణి తదితరులు హాజరయ్యారు.ముందుగా విద్యార్థులు, ఎంపిడిఓ గంగయ్య జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో మేధాశక్తిని పెంపొందించడానికి గ్రంథాలయాలు దోహదపడుతాయన్నారు.గ్రంథాలయ పఠనంతో జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునన్నారు.మొబైల్ ఫోన్లు,టీవీలపై ప్రాధాన్యత తగ్గించి పుస్తక పట్టణంపై మక్కువ పెంచుకోవాల న్నారు. అనంతరం గ్రంథాలయ అధికారి చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయన్నారు.గ్రంథాలయాల ఆవశ్యకతను తెలియజేయడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు.ఇందులో భాగంగా విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏ. పద్మావతమ్మ విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

# రాజంపేట ఏపి ఎన్జిజివో ఎన్నిక ఏకగ్రీవం



**రాజంపేట మేజర్న్యూస్:** కడప జిల్లా ఛైర్మెన్ యంవేణుగోపాల్రెడ్డిరాజంపేట ఎన్నికలు అధికారి గాజి నాగేశ్వర్, సహాయ ఎన్నికల అధికారిగా నరసింహులు పరిశీలకులుగా వాసన్ను శుక్రవారం స్థానిక ఏపీ ఎన్జీవో కార్యాలయంలో ఏపీ ఎన్జీవో ఎన్నిక ఏకగ్రీవంగా నియమించారు , ఎన్ని కలఅధికారినాగేశ్వర్ మాట్లాడుతూ రాజంపేట ఏపీ యన్జిజివో అసోసియేషన్కు 12పోస్టులకు గాను ఒక్కొక్క నామినేషన్ మత్రమే దాఖలు అయినందు వల్ల మొత్తం సంఘసభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది. ఈ కార్యక్రమం లో కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీ నివాసులు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్,కార్యదర్శి నిత్య పూజయ్య, పాల్గొన్ని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసారు అధ్యక్షులు బి శ్రీ నివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వైప్రసాద్యాదవ్, యం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు అల పర్తి విద్యా సాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి రమణ ఆధ్వర్యంలో ఉద్యోగులు డిమాండ్స్ జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, డిఏ, చైల్డ్ కేర్ లీవ్, పోలీస్ వారికి సరండర్ లీవ్,చాలా డిమాండ్స్ సాధించారాని, త్వరలో పీఆర్సి, ఇతర డిమాండ్స్ తప్పకుండా సాధిస్తారని తెలియజేశారు. ఎన్నికైన నూతన కార్యవర్గం : అధ్యక్షులు. ఎం. వరదయ్య, అనిమల్ హస్బండరీ డిపార్ట్మెంట ,సహ అధ్యక్షులు ఎన్. హరి ప్రసాద్ బాబు పంచాయతీరాజ ఉపాధ్యక్షులు ,కె. కిరణ్ రెవెన్యూ డిపార్ట్మెంట్ ,చంద్రమౌళి జ్యూడిషల్ డిపార్ట్మెంట్ ,విజయ్ కుమారి (విమెన్ వింగ్), మెడికల్ హెల్త్ , నాయుడు –ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ,పి వెంకటేష్, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్, కార్యదర్శి టి. విజయ్ కృష్ణ – రెవెన్యూ డిపార్ట్మెంట్ ,సంయుక్త కార్య దర్శులు బి.సరళ-మెడికల్ హెల్త్ ,ఎం. హరిప్రసాద్ –సోషల్ వెల్ఫేర్ ఈ. నరసింహులు పంచాయతీ రాజ్ టి. వెంకటసుబ్బయ్య – అనిమల్ హస్బండరీ బి హర్షవర్ధన్ బి హర్షవర్ధన్ ఆర్గనైసింగ్ సెక్రటరీ బి మనీ డిస్ట్రిక్ట్కౌన్సిలర్ కోశాధికారి బి. శ్రీనివాసరాజు మెడికల్ హెల్త్ తదితరులు ఉన్నారు.

# క్యాన్సర్ గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు



**ఒంటిమిట్ట,మేజర్న్యూస్ :** ఒంటిమిట్ట మండలం లోని రాచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిద్ధవటం సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో కీటక జనిత వ్యాధుల గురించి మరియు చేతుల పరిశుభ్రత, క్యాన్సర్ గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. క్యాన్సర్ రాకుండా గుట్కా పాన్ పరాగ్, బీడీ,చుట్ట, సిగరెట్, తంబాకు వీటన్నిటికి ప్రజలు దూరంగా ఉండాలని తెలియ పరిచారు. ప్రతి కుటుంబం దోమతెరలో నిద్రించాలని, వేపాకు పొగ పెట్టుకోవాలని, దోమ పుట్ట కూడదు దోమ కుట్టకూడదని తెలియపరిచారు. సూపర్ వైజర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం సచివాలయాల పరిధిలోని ప్రతి గ్రామంలో డ్రై డే ఫ్రైడే తప్పనిసరిగా పాటించాలని తెలియపరిచారు. సూపర్ వైజర్ లక్ష్మీ నరసమ్మ మాట్లాడుతు ప్రతి సోమవారం 9 సచివాలయ పరిధిలోనిగ్రామాలనందుఅశుభ్రమైన ప్రాంతాలను గుర్తించి ఏపీ ఏఎన్ఎం యాప్ ద్వారా అప్లోడ్ చేయాలనిసూచించారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జమాల్ రెడ్డి , ఉపాధ్యాయుల బృందం, సిహెచ్ఓ అక్క, ఏఎన్ఎం లు నాగరాణి, శశికళ ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



# చరిత్ర తిరగరాసిన బీహార్ ఎన్నికలు

బిజెపి నాయకుల సంబరాలు



**చిట్వేలి మేజర్ న్యూస్ :** చరిత్ర తిరగరాసిన బీహార్ ఎన్నికలు దేశంలో బిజెపి చేపడుతున్న అభివృద్ధి దేశ రక్షణ వంటి అంశాలపై ప్రజలు గట్టి నమ్మకం ఏర్పడిందని ఎందుకు నిదర్శన ఈ ఎన్నికలే చూపుతున్నాయని అన్నమయ్య జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు తంబరపు సుబ్బరాయుడు, జిల్లా బిజెపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆకేపా టి వెంకటరెడ్డి, అన్నారు. శుక్రవారం, బీహార్ ఎన్నికలు విజయం సాధించిన సందర్భంగా బిజెపి తరపున రాజంపేట నడిబొడ్డున చిట్వేలికి చెందిన నాయకులు కార్యక్రమంలో పాల్గొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడుతూ బిజెపి విజయం భారతమాత సాధించిన విజయమని దేశ ప్రధాని నరేంద్ర మోదీ, చేపడుతున్న దేశ సంరక్షణ దేశ రక్షణ భారతదేశ అభివృద్ధి వైపు పయనిస్తున్న సందర్భంలో బీహార్లు ఎన్నికలు జరగడం అక్కడి ప్రజలు విజయకేతన ఎగరవేయడం గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. దేశానికి బిజెపి ఏమి చేస్తుందో బిజెపిని వేలు ఎత్తి చూపించే వారికి ఇది ఒక నిదర్శనంగా నిలిచిందన్నారు. దేశ ప్రధానిపై అవాకులు చవాకులు మాటలు మాట్లాడే వారికి ఇది ఒక గుణపాఠం అన్నారు. దేశం అభివృద్ధి వైపు నడవాలంటే బిజెపి గెలవాలన్న లక్ష్యాన్ని ఆ రాష్ట్ర ప్రజలు నమ్మకం ఈ యొక్క గెలుపుకు నాంది పలికిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీలు



**గాలివీడు,మేజర్న్యూస్ :** మండలంలోని ఎరువుల షాపులను ఏడీఏ మాజీ దావూద్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీలర్లకు ఆయన పలు సూచనలు జారీ చేశారు. లైసెన్సులు తప్పనిసరిగా షాపుల్లో ప్రదర్శించాలని, గుర్తింపు పొందిన కంపెనీల నుంచే ఎరువులు కొనుగోలుచేసిరైతులకువిక్రయించాలనిఆదేశించారు. బిల్లులు, ఇన్ వాయిస్లు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలన్నారు.అధిక యూరియా వాడకంపై రైతులకుఅవగాహనకల్పించాలని,నానోయూరియా ప్రయోజనాలను వివరించాలని సూచించారు. రైతులను మోసగించి అధిక ధరలకు ఎరువులు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి గౌతమి, నాగిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ లెవెల్ క్రికెట్ పోటీలకు గాలివీడు ఉపాధ్యాయులు

**గాలివీడు,మేజర్న్యూస్ :** ప్రభుత్వం నిర్వహిస్తున్న సివిల్ సర్వీసెస్ స్పోర్ట్స్ టోర్నమెంట్లో భాగంగా 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరిగిన జిల్లా స్థాయి ఎంపికల్లో క్రికెట్ విభాగంలో గాలివీడు మండలంలో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులు దేరంగుల రామేశ్వర్, మడితం రమణయ్య, పి. సురేష్ కుమార్ లు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారులు పి నాగరాజు, వి శ్రీనివాసులు తెలిపారు. వీరు ఈనెల 19వ తేదీ నుండి 22వ తేదీ వరకు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న స్టేట్ లెవెల్ ఎంపిక పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను ఎంఈఓ లు అభినందించారు.





# జాతీయ నాయకుల స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలి

– ఉర్దూ హైస్కూల్ హెచ్.ఎం ఎ.అపర్ణా దేవి సూచనలు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : జాతీయ నాయకుల స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని నిమ్మనపల్లె జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానో ఓపాధ్యాయురాలు ఎ.అపర్ణా దేవి పేర్కొన్నారు.శుక్రవారం పాఠశాల ఆవరణంలో బాలల దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా,ఆనందంగా జరుపు కున్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.విద్యార్థులంతా ఒకచోట చేరడంతోక్యాంపస్‌ఉత్సాహంతో నిండిపోయిం ది. ఈ కార్యక్రమంపాఠశాలఅసెంబ్లీతో ప్రారంబమైంది,దీనిలోఉపాధ్యాయులుఆరోజు ప్రాముఖ్యతను గొప్పగా వివరించారు.నెహ్రూ పిల్లల పట్ల ఉన్న ప్రేమకు నివాళులర్పించారు. ఇందులో భాగంగా పరుగు పందేలు,వాలీ బాల్ మరియు కబడ్డీతో సహా వివిధ క్రీడాపోటీలు నిర్వహించారు. అనంతరం బహుమతులు పంపిణీ కార్యక్రమం, వివిధ కార్యక్రమాల విజేతలను సత్కరిం చారు.ఈ సందర్భంగా హెచ్.ఎం అపర్ణాదేవి, జాతీయ ఉర్దూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,యుటీఎఫ్ నాయకులు అబ్దుల్ నాదిర్షా వలిలు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే దేశభక్తి జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలన్నారు. స్వాతంత్ర సమరయోధులు,జాతీయ నాయకుల స్ఫూర్తితో ముందుకు సాగాలని,తద్వారా దేశ అభివృద్ధిలో



భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఇందులో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నందుకు ప్రధానో పాధ్యాయురాలు,ఉపాధ్యాయులు అభినందిస్తూ భవిష్యత్ కార్యక్రమాలలో పాల్గొనడానికి వారిని ప్రేరేపించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులుపి.ముంతాజ్‌బేగం,ఎస్.గుల్జార్ అహమ్మద్,షేక్ ఇర్షాద్ అలీ,ఎస్.మసూద్, జి.నయాజ్ ఖాన్,ఐ.ఖాదర్ వలి,ఎస్.నీలవేణి, ఎస్.ఇర్షాద్ బేగం,ఎస్.నౌషాద్ బాషా మరియూ మత్స్య శాఖ ప్రత్యేక అధికారి సుబ్బనారాయణ పాల్గొన్నారు.

# చెత్త ఇవ్వండి సరుకులు తీసుకోండి

శ్రీకాళహస్తి ట్రైనీ ప్రిన్సిపాల్ సరళ

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలం లోని మండల అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం నాడు తడి చెత్త పొడి చెత్త పై పొదుపు సంఘాలకు ఆనిమేటర్లకు సిఆర్పి లకు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించారు ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి నుంచి ట్రైనీ ప్రిన్సిపాల్ సరళ పాల్గొన్నారు ఆమె మాట్లాడుతూ. చెత్త నుండి సంపద సృష్టించవచ్చుని. చెత్త ఇవ్వండి సరుకులు తీసుకోండి అనే నినాదంతో డ్వాక్రా మహిళలు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించాలని తెలిపారు అంతేకాకుండా. పారిశుద్ధ్యం పాటించాలని మన గృహాల మధ్య నీరు నిల్వ లేకుండా చేయాలని దోమ కాటువలన డెంగ్యూ జ్వరం వచ్చే ప్రమాదాలు ఉన్నాయని తడి చెత్త బకెట్లలో పొడి చెత్త సంచుల్లో వేసుకొని ప్రభుత్వ చెత్త వాహనాలకుఅందించాలనిసరళ కోరారు. అంతేకాకుండా డిఎల్ పి ఓ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ 21 తేదీనాడు ఒంటిమిట్ట పంచాయతీలో చెత్త సేకరణ కోసం ఇంటింటికి సీఆర్పీలు. డ్వాక్రా సంఘాలు వస్తారని అన్నారు. ఒంటిమిట్ట ఎంపీడీవో. జెట్టి సుజాతమ్మ మాట్లాడుతూ జిల్లాలో చెత్త సేకరణలో ఒంటిమిట్ట మండలం వెనుకబడి ఉందని జిల్లాలో 60 శాతం ఉన్న ఒంటిమిట్ట మండలంలో50 శాతం లేకపోవడం బాధాకరమని అందరూకలిసికట్టుగా 21 తారీకు చెత్త సేకరణలో జిల్లా స్థాయి మంచాలన్నారు. ఒంటిమిట్ట కార్య




దర్శి సుధాకర్ మాట్లాడుతూ ఒంటిమిట్ట పంచాయతీలో ఈనెల 21న జరగబోయే తడి పొడి చెత్తలా సేకరించి ప్రజలకు వాటి బదులుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తూ విజయవంతం చేసే పనిలో డ్వాక్రా సంఘాల మహిళలు . సీఆర్పీలు. కదలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు. పొదుపు సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ భారతదేశ ఖ్యాతిని పెంచింది

అమరులైన సైనికుల జ్ఞాపకార్థం పట్టణంలో విగ్రహం ఏర్పాటు - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ స్పష్టం - మాజీ సైనికులకు పేరుపేరునా ఘనసన్మానం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మదనపల్లి మాజీ సైనికులు అందరూ కలిసి ఆపరేషన్ సింధూర్ విజయ వంతమైన సందర్భంగా సైనికుని విగ్రహం ఏర్పాటు చేసి ప్రారంభోత్సవానికి మదనపల్లి శాసనసభ్యులు యం.షాజహాన్ భాషాని ఆహ్వానించారు.మదనపల్లె నియోజకవర్గంలో అనుక్షణం జాతీయ భావాలను పెంపొందించడంతో పాటు సర్వమత సమ్మేళనం కోసం పరితపించే ఎమ్మెల్యే షాజహాన్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా వారి విన్నపాన్ని గౌరవించి శుక్రవారం ముఖ్యఅతిథిగా



విచ్చేసి సైనిక విగ్రహానికి సెల్యూట్ చేసి జాతీయ గీతం ఆలాపిం చారు.అంతేకాకఎమ్మెల్యే షాజహాన్ సైనికులుఅందరినిపేరపేరునా ఆహ్వానించి శాలువాతోసత్కరించిసైనికులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.అలాగే టౌన్ బ్యాంక్ కూడలిలోసైనికులవిగ్రహం ఏర్పాటుకు అన్నివిధాలుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దేశరక్షణలో సైనికుల త్యాగాలు మరువలేనివని, సైనికులను మనమందరంగౌరవించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి,మాజీ సైనిక సంఘం అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు,టిడిపి నాయకులు బీదం గురునాథ్ యాదవ్,మండపల్లి మధుసూదన్ రెడ్డి,జీవి నాయుడు,ఇంతియాజ్, దాదు మాజీ సైనికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# విశ్వం సిబిఎస్ఈ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

– జాలీ జంక్షన్ ఏర్పాటుతో చిన్నారుల్లో సందడే సందడి



**కురబలకోట,మేజర్‌న్యూస్** : అంగళ్లు సమీపం లోని విశ్వం సి.బి.ఎస్.ఈ పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ ఏడాది "జాలీ జంక్షన్"లో బాలల దినోత్సవం పుస్తకాలకంటే నవ్వులు,బెలూన్లకంటే స్నేహాలు మరింత గట్టిగా ప్రకాశించాయి.సిజిలింగ్ ఫుడ్ స్టాళ్లు,థ్రిల్లింగ్ గేమ్స్‌తో మొత్తం క్యాంపస్ మాయాజాలం నిండిన పిల్లల ప్రపంచంలా మారిపోయింది.పిల్లల మనసును ప్రతిబింబించేలా మొత్తం ప్రాంగణం అందంగా అలంకరించబడింది.క్లౌన్ మస్కట్లు అందరిని నవ్వులతో, కౌగిలింతలతో ఆహ్వానించాయి.చాట్ కార్నర్‌లోని టాంగీ పొటాటో ట్విస్టర్,స్వీట్ సర్ప్రైజెస్‌లోని చాక్లెట్ ఫౌంటెన్ పరిమళంతో నిండింది.టీచర్లు అందించిన ప్రత్యేక అసెంబ్లీ కార్యక్రమం ప్రేక్షకుల్ని నవ్వుల వర్షంలో తడిపింది.సాక్ రేస్,టగ్ ఆఫ్ వార్,బెలూన్ బస్ట్ ఛాలెంజ్,క్రికెట్,కబడ్డీ ఇవి అన్నీ పిల్లలకి ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.డీజే డ్యాన్స్ ఈ వేడుక ఈ కార్యక్రమానికి సరికొత్త ఉత్సాహాన్ని నింపింది.బాలలదినోత్సవఏర్పాట్ల పట్ల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రోజ్లిన్ ప్రియా మాట్లాడుతూ పిల్లలని, కలలుగనే వారిని,భవిష్యత్ ఆవిష్కర్తలనూ గౌరవిస్తున్నామని,బాల్యాన్నిమర్చిపోకండి,అది మీ ప్రయాణానికి ఇంధనంగా నిలవాలని ఆమె జాలీ జంక్షన్ పోస్టర్‌నుఆవిష్కరించారు.విద్యార్థులర్యాంప్ షో అందరి హృదయాలను గెలుచుకుంది. చివరగా జరి గినఫీడ్‌బ్యాక్‌సెషన్‌లోవిద్యార్థులు తమ ఆనం దాన్ని పంచుకున్నారు.ఎం.ప్రభాకర్‌రెడ్డి మాట్లా డుతూ జాలీజంక్షనుతోవిశ్వంస్కూల్ వెలుగులు నిండాయి. ఆహారం,ఆటలు,నవ్వులు చిరస్మరణీయంగా బాలలదినోత్సవంజరిగింది.ఈ రోజును అద్భుతంగా మార్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.



# ఘనంగా 72వ సహకార వారోత్సవాలు



**వీరబల్లి,మేజర్ న్యూస్** : 72వ సహకార వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు మచిలీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ అప్పలనేని నాగరాజు నాయుడు, జిల్లా సహకార శాఖ అధికారి గురు ప్రకాష్ సహకార జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా గురు ప్రకాష్ మాట్లాడుతూ భారత దేశంలో సహకార ఉద్యమానికి పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఆధ్యుడని, ప్రతి సంవత్సరం నెహ్రూ పుట్టినరోజున సహకార వారోత్సవాలు ప్రారంభమై, 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా అన్ని సహకార సంఘాలలో ఈ ఉత్సవాలు జరుపుతారనిఆయనతెలియజేశారు.చైర్మన్ నాగరాజు నాయుడు మాట్లాడుతూ మట్లి సహకార సంఘం ఇప్పటివరకు 294 మంది రైతులకు 3.10 కోట్లు పంటరుణాలు,366 మంది రైతులకు 12.51 ఒక కోట్లు దీర్ఘ కాలిక రుణాలు మంజూరు చేశారని, ఇంకనూ అర్హత కలిగిన అందరి రైతులకు రుణాలు అందిస్తామని ఆయన తెలియజేశారు. ప్రొద్దుటూరు సహకారం శిక్షణ కేంద్రం ఫ్యాకల్టీ సాయినాథ్ మాట్లాడుతూ తమ శిక్షణ కేంద్రం ద్వారా నిరుద్యోగులకు సహకారసిబ్బందికిప్రతి ఏడాది శిక్షణా తరగతులు నిర్వహిస్తామని, నిరుద్యోగ యువతకు సహకార శిక్షణ ఆరు నెలలపాటు పొందిన తర్వాత వారికి ప్రభుత్వం తరఫున సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కమిటీ సభ్యులు ఆంజనేయులు, వెంకటరమణ, సబ్ డివిజనల్ సహకార అధికారి హబీబుల్లా, సీనియర్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, డిసిసిబి సూపర్వైజర్ ప్రదీప్ రెడ్డి, సంఘ సీఈవో జాఫర్ వలి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్ వితరణ

గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ ట్రస్ట్ చైర్మన్ పార్థసారధి

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** బాలల దినోత్సవం సందర్భంగా రైల్వే కోడూరు గ్రామ పంచాయితీ కార్యాలయం నందు జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కాకుమూరి నరసింహులు ఆర్థిక సహకారంతో రైల్వేకోడూరు పట్టణ పరిధిలోని తోటిళ్లు అంగన్వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్‌ను ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారధి అందజేశారు.పిల్లల వసతి కొరకు అభ్యర్థించగా వెంటనే స్పందించి సీలింగ్ ఫ్యాన్ అందించినందుకు దాత కాకుమూరి నరసింహులుకు ట్రస్ట్ చైర్మన్ పార్థసారధి, అంగన్వాడీ కార్యకర్త డి. కాత్యాయని, సహాయకురాలు ప్రభావతి, ప్రజలు, పిల్లలు ధన్యవాదాలు తెలిపారు. అనం తరం బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు స్వీట్స్ అందజేశారు.

# శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ బోర్డింగ్ స్కూల్లో శుక్రవారం నాడు బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కడప డివిజన్ ఎ.జి.ఎం డి. రమణయ్య ప్రాంతీయ సంచా లకులు పి.మహబూబ్‌బాషా పిల్లలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారత మొట్టమొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినమైన నవంబర్ 14నబాలలదినోత్సవంగాదేశమంతా జరుపుకుంటా మనిఅన్నారు. బాలలపట్ల ఆయనకుగల ప్రేమకు ఇదిచిహ్నంగా గుర్తుచేశారు.నేటి పిల్లలే రేపటి పౌరులనివారిచేతుల్లోదేశభవిష్యత్తు ఉంద న్నారు.బాలలు గులాబీ లాంటి మృదువైన స్వభావం కలిగి ఉంటారని ఎర్రగులాబిని ఆయన అందుకు చిహ్నంగా ఎప్పుడూతనఎదపై ఉంచుకుంటారన్నారు.ఈ సందర్భంగా కొందరు పిల్లలు నెహ్రూ వేషధారణలో అలరించారు. అంతకుముందు జవహర్లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి జ్యోతిని వెలిగించి కార్యక్ర మాన్ని ప్రారంభించారు.వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థి నీ విద్యార్థులు పాఠశాలప్రాంగణంలోకోలాహలంగాకనిపించారు.అనంతరం వివిధ ఆటల పోటీలలో గెలుపొందినవిద్యార్థులకుప్రాంతీయసంచాలకులు మహబూబ్ బాషా ప్రిన్సిపల్ కళాభారతి చేతుల మీదుగా బహు మతులు అందజే శారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ ఇన్చార్జిలు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ పరిధిలో నాస్థాయి ఏమిటో అందరికీ తెలుసు

- ఏనాడు పెద్దిరెడ్డి కుటుంబాన్ని సాయం కోసం ఆశ్రయించలేదు
- వైసీపీ ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ చరిత్ర తెలుసుకుని మాట్లాడాలి
- మాజీ మంత్రి పెద్దిరెడ్డిది ధృతరాష్ట్ర కౌగిలని ఆనాడే హెచ్చరించా
- వైసీపీ పాలనలో తనపై తప్పుడు కేసులు పెట్టి వేధించారు
- టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : తనపై వైసీపీ మదనపల్లి నియోజకవర్గం ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ చేసిన ఆరోపణలు అర్థరహితమని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్ ఘాటుగా విమర్శించారు.శుక్రవారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను కళాశాల స్థాయినుండే ఎన్నికల్లో పోటీ చేశానని గుర్తు చేశారు.మాట్లాడే ముందు తన చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని నిస్సార్ అహమ్మదుకు సూచించారు.తాను ఏనాడు కూడా తన అవసరం కోసం పెద్దిరెడ్డి కుటుంబం వద్దకు వెళ్లలేదన్నారు .మదనపల్లి నియోజకవర్గంలో వైసీపీ పాలననో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్నందుకు తనని అనేక రకాలుగా ఇబ్బంది పెట్టడంతోపాటు తోటకు వెళ్లకుండా దారిని మూసివేస్తే సివిల్ కోర్టుకు వెళ్లి సమస్యపైన పోరాడుతున్నట్లు వెల్లడించారు.గతంలో పెద్దిరెడ్డి డిసిసి అధ్యక్ష పదవికి తన మద్దతును ఎంపీ మిధున్ రెడ్డి కోరిన విషయాన్ని గుర్తుచేశారు.మదనపల్లి నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలని అప్పటి కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి గులాబ్ నబీ ఆజాదును మాజీ మున్సిపల్ చైర్మన్లు ముజీబ్ హుస్సేన్,షమీం అస్లాంలతోపాటు కోరి ఒత్తిడి తీసుకు వచ్చిన పలితమే నేడు మైనార్టీలో అవకాశం వచ్చిందని చురకలుఅంటించారు.ఏనాడు కూడా రాజకీయాల వైపు రాని మీరు,ఉద్యోగం చేసుకుంటూ పదవి విరమణ చేసిన తరువాత రాజకీయాల్లోకి వచ్చి అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు.తాను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధృతరాష్ట్ర కౌగిలని ఆనాడే చెప్పానన్నారు.తాను అనేక రాజకీయ పదవులు అనుభవించడంతోపాటు నిమ్మనపల్లి మండలంలో ఐదు పంచాయతీల నుండి పోటీ చేశానని తెలిపారు.తనతోపాటు తన భార్య సర్పంచులుగా పని చేశామని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మీకు ఎక్కడికి వెళ్లాలన్న స్వేచ్ఛను ఇచ్చిందని,అయితే గత ప్రభుత్వంలో గృహ నిర్భదం మొదలుకుని ,కేసులు, అరెస్టులతో ఇప్పటికి కోర్టుల చుట్టూ తిరుగుతున్నామని ఆరోపించారు.మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ఎంపీ ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నిస్తే తనపై ఆరోపించడం అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు.ముఖ్యంగా కడప – రాయచోటి –మదనపల్లి – బెంగళూరు రైల్వే లైను ఏమైందని మూడు పర్యాయాలు ఎంపీగా గెలిచిన మిథున్ రెడ్డినిప్రశ్నించామన్నారు.పంచాయతీరాజ్ ఇంజనీరుగా పదవీ విరమణ చేసిన నిస్సార్ అహ్మద్ నిజాయితీపరుడని,అయితే ఆయన వైసీపీ పార్టీలో చేరడంతో ఆ వాసనలు అంటుకున్నట్లు ఉన్నాయని ఎద్దేవా చేశారు.అనంతరం తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి రాటకొండ మధుబాబు, టిడిపి రాజంపేట పార్లమెంట్ మైనార్టీ అధికార ప్రతినిధిఅన్వర్‌బాషాలుమాట్లాడుతూ నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలు తమ సమస్యలను చెబితే వాటిని పరిష్కరిస్తామని చెప్పటం ప్రభుత్వ నిబద్ధతకునిదర్శనమన్నారు.మదనపల్లి మండలంలో ఓబులనాయిని చెరువుకు హంద్రీ–నీవా జలాలతో నింపిసాగుతాగునీటి కష్టాలకు ప్రభుత్వం తెరదించడంపట్లకృతజ్ఞతలుతెలిపారు.ఈ కార్యక్రమంలోనిమ్మనపల్లిమండలఅధ్యక్షులు రమణ, గండికోట గణేష్‌బాబు,మాజీసర్పంచ్‌లక్ష్మన్నఎం.విద్యా సాగర్, గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున, హరి, భాస్కర్,రామచంద్ర,జనార్దన్ రెడ్డి,పిల్లి రవి టిడిపి నాయకులు,కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్న సంతర్పణ



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లెలోని శివాలయ ప్రాంగణంలో కార్తీక మాసం లో భాగంగా భక్తులకు, మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు అన్న సంతర్పణ కొనసాగుతోంది. శివాలయం లో కార్తీక మాసం ప్రారంభం నుంచి వైకుంఠ ఏకాదశి ముందు వరకు ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ చేస్తున్నారు. ఇందులో భాగంగా గత నెల 16న ప్రారంభమైన అన్న సంతర్పణ కార్యక్రమం దాతల సహాయ సహకారాలతో కొనసాగుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం అయ్యప్ప మాలధారణ భక్తులు సుండుపల్లె మండల డిప్యూటీ తహసీల్దార్ వినూత్ కుమార్ రెడ్డి, గ్రామ రెవెన్యూఅధికారిరవిశంకర్‌లు అయ్యప్ప, గోవింద, శివ మాలధారణ భక్తులతో పాటు సుమారు నాలుగు వందల మందికి పైగా అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఆలయంలో విరుపాక్ష స్వామికి దాతలు వినూత్ కుమార్ రెడ్డి, రవిశంకర్ లు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు

## అంగన్వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్ వితరణ

గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ ట్రస్ట్ చైర్మన్ పార్థసారధి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** బాలల దినోత్సవం సందర్భంగా రైల్వే కోడూరు గ్రామ పంచాయితీ కార్యాలయం నందు జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కాకుమూరి నరసింహులు ఆర్థిక సహకారంతో రైల్వేకోడూరు పట్టణ పరిధిలోని తోటిళ్లు అంగన్వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్‌ను ట్రస్ట్ చైర్మన్ కె.పార్ధసారధి అందజేశారు.పిల్లల వసతి కొరకు అభ్యర్థించగా వెంటనే స్పందించి సీలింగ్ ఫ్యాన్ అందించినందుకు దాత కాకుమూరి నరసింహులుకు ట్రస్ట్ చైర్మన్ పార్ధసారధి, అంగన్వాడీ కార్యకర్త డి. కాత్యాయని, సహాయకురాలు ప్రభావతి, ప్రజలు, పిల్లలు ధన్యవాదాలు తెలిపారు. అనం తరం బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు స్వీట్స్ అందజేశారు.

## మాలమహానాడు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

– జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమాల సుదర్శనం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలో నవంబర్ 16న జరుగు మాలమహానాడు రాష్ట్ర మహాసభకు మాల కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ యమాల సుదర్శనం పిలుపునిచ్చారు.మదనపల్లి పట్టణంలోని మాల మహానాడు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యమా ల సుదర్శన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళిత బహుజనలను నిత్యం అత్యాచారాలకు, అఘాయిత్యాలకు,సాంఘిక బహిష్కరణ లకు ఎంతో మంది దళితులు గురవుతున్న ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు పట్టించుకోడుకు పోవడం లేదన్నారు.పాలకుల కపట ప్రేమకు గురై దళితులు నిట్టు నిలువుగా చీలిపోయి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లతో ప్రజాప్రతినిధులుగా ఉన్న మాలనాయకులు మాలపట్ల కిరాతకంగా దాడులు,సాంఘిక బహిష్కరణలు చేస్తుంటే సమస్య తమది కాదన్నట్లు ఆయా పార్టీలకు పాలేరుగా వివరిస్తూ మాలపై జరుగుతున్న స్పందించకపోవడం బాధాకర విషయ మన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మాలలపై జరుగుతున్న దాడులు,అత్యాచారలు,అనేక సమస్యలపై ఈ నెల 16న మదనపల్లి పట్టణంలో పెద్ద ఎత్తున తమిళనాడు,కర్ణాటక,తెలంగాణ,ఆంధ్రకు చెందిన దళిత మేధావులతో కలిసి మాల మహానాడు మహాసభ ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు.ఈ మాల మహాసభకు వేలాదిమంది మాల కుటుంబ సభ్యులు అందరూ స్పందించి కలిసికట్టుగా మన హక్కుల పోరాటం కోసం కలిసి ఈ సభ రావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు యమాల చంద్రయ్య,గుండా మనోహర్,మోహన్,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేయండి

డిఎల్పిఓ నాగరాజు

**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు ఎంపీడీవో కార్యాలయంలోశుక్రవారండిఎల్పిఓ నాగరాజు పంచాయతీ కార్యదర్శిలతో సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గ్రామాల్లో చేపట్టిన స్వామిత్ర సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలనిసూచించారు.గ్రామాల్లోపారిశుద్ధ్యం, తాగునీరు, మౌలిక సదుపాయాలపైప్రత్యేకశ్రద్ధచూపాలన్నారు.సకాలంలో పన్నుల వసూళ్లు చేయాలన్నారు. అనంతరం బురకాయలకోట పంచాయతీలో డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ను డి ఎల్పిఓ నాగరాజు, ములకలచెరువు డిప్యూటీ ఎంపీడీఓ మోహన ప్రతాప్ పరిశీలించారు.చెత్తసంపదకేంద్రాన్నిసందర్శించి తగు సూచనలు అందించారు.పొడి,తడిచెత్త వేరుచేసిసంపద తయారీకి సహకరించా లన్నారు. గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీఓ మోహన ప్రతాప్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



## ఘనంగా బాలల దినోత్సవం



**చిట్వేలి మేజర్‌న్యూస్** : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిట్వేల్ నందు బాలల దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదటగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు , పాఠశాల చైర్మన్ శివ శంకర్ రాజు,ముఖ్య అతిథి జనార్ధన రావు (జానీ) మరియు ఉపాధ్యాయ సిబ్బందికలసినివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు మాట్లాడుతూ,బాల్యం అనేది మరపురానిదని, జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవంగా నిర్వహిస్తున్నామని,నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుకావున క్రమశిక్షణ తో చదివి దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు.అంతేకాదు.. నెహ్రూకి పిల్లలన్నా, గులాబీ పువ్వులన్నా ఎంతో మక్కువ. ఆయన పిల్లలను జాతి సంపదలుగా చెబుతుండేవారు. అందుకే ఆయన పుట్టినరోజున భారత్‌లో 'బాలల దినోత్సవం' జరుపుకుంటు న్నారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి – 1 ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ పిల్లలందరూ బాగా చదువుకుని మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని మీకోసం ప్రభుత్వం ఎన్నో రకాల సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు నిర్వహించిన క్రీడా పోటీలకు బహుతుమతులు స్పాన్సర్ చేయడానికి వచ్చిన జనార్ధన రావు (జానీ)మాట్లాడుతూ ప్రతిఏటా చిల్డ్రన్స్ డే జరుపుకోవడం వారి సంరక్షణ, పరిశుభ్రత ఆవశ్యకత గురించి అవగాహన పెంచినట్లు అవుతుందని అన్నారు.భారత దినోత్సవం పురస్కరించుకొని 9వ తరగతి విద్యార్థులు సుస్మిత ,లిఖిత మరియు దివ్యశ్రీ పాఠశాలలో మొక్కలు నాటడంజరిగింది.బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది విజేతలకు అతిధుల చేత పాఠశాల చైర్మన్ శివ శంకర్ రాజు మరియు ఉపాధ్యాయ బృందం చేత బహుమతి ప్రధానం చేయడం జరిగింది.అలాగే పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని విజయ లక్ష్మి తెలుగు కథల పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులుఇవ్వడంజరిగింది.చివరగా వ్యాయామఉపాధ్యాయులురమాదేవి ఆధ్వర్యంలో విద్యార్థుల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, విశ్వనాథం,శ్రీదేవి,సుహాసిని,కళావతి,లిల్లీ పుష్పారాణి,వెంకటరమణ,సుభాస్ చంద్ర బోస్,ఈశ్వర్ రాజు ,నాగ లక్ష్మి మొదలగు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్వే నెంబర్ 513లో గుడిసెలను తొలగించిన రెవెన్యూ అధికారులు

**– అందులో 1.72 సెంట్లు భూమి రజకులకే కేటాయించాలి – హైకోర్టు ఆర్డరును అమలు చేయాలని శ్రీ రామ రజక సంఘం విజ్ఞప్తి**



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం రెడ్డిస్ కాలనీ ఎక్స్టెన్షన్ ఏరియాలో సర్వే నెంబర్ 513లో 1.72 సెంట్లు భూమికి ఇప్పటికే హైకోర్టు ఆర్డరుతో 2001 సంవత్సరంలో 27 మంది రజకులకు ఇంటి పట్టాలు కేటాయించారని శ్రీ రామరజక సంఘం సభ్యులు పేర్కొన్నారు. అయితే తమకు కేటాయించిన స్థలంలో తాము పొజిషనులో ఉండటానికి గుడిసెలు వేసుకోగా శుక్రవారం రెవెన్యూ అధికారులు వాటిని తొలగించడం జసరిగిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్థలంలో రజకులకు ఇంటి స్థలాలు కేటాయించాలని స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే ఆవుల మోహన్ రెడ్డి 1990లో ప్రతిపాదనలు పెట్టగా 2001లో పట్టాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఈ స్థలానికి 1990లో ఆగష్టు నెలలో మదనపల్లి మునిసిపాలిటి లేఅవుట్ కూడ అప్రూవల్ చేసిందని గుర్తు చేశారు. కాగా ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ 1992లో హైకోర్టులో పిటిషన్ వేయగా,2000లో పట్టాలు ఇవ్వాలని హైకోర్టు ఆర్డరుతో అందరికి ఇచ్చారని తెలిపారు. అప్పట్లో తాము ఇండ్లు కట్టుకోవడానికి ఆర్థిక స్తోమత లేక ఇండ్లు కట్టుకోలేకపోయామని ఇంటిపట్టాలు పొందిన బాధిత లబ్ధిదారులు అరుణ,గిరిజ,మంజులమ్మ, లక్ష్మీదేవి,అనూష, మంగమ్మ,అపర్ణ, రమాదేవి, తులసమ్మ ,రేణుకమ్మ, దీప,సరస్వతి,రెడ్డమ్మ,రెడ్డప్ప,రమణ,హరి,కలిచర్ల రామ్మూర్తిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళా బాధితురాలతోపాటు,రజక సంఘం నాయకులు ముదిమడుగు రామ్మూర్తి మాట్లాడుతూ తమకు కేటాయించిన భూమిలో అనధికారకంగా అధికారులతో కొందరు కుమ్మక్కై,తమకు ఇంటి పట్టాలు ఇచ్చే సమయం కోర్టులో కేసు వేయడం వలన మేముకూడా కోర్టును ఆశ్రమించామని తెలి పారు. దీంతో తమకు 2001లో ఇంటి పట్టాలు ఇచ్చినా స్థలంలోకి రాకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం గుడిసెలు వేసిన తొలగిసున్నారనితెలిపారు. ఈ విషయంలో ఇప్పటికే అనేక పర్యాయాలుమండలతహసీల్దార్,సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టరుకి పిర్యాదు చేసిన ఎలాంటి స్పందన లేదన్నారు. కోర్టుఆదేశాలుకూడపరిగణలోకి తీసు కోకుండాఅన్యాయంచేయడానికిపక్కదారి పట్టిస్తు న్నారని,కావునరెవిన్యూఅధికారులు, ప్రభుత్వం, శాసన సభ్యులు రజకులకు న్యాయం చేయాలని కోరారు.

# ముక్కా వరలక్ష్మమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పండుగోల మణి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు నియోజవర్గ ప్రజలకు కన్నతల్లిలాగా పార్టీలకు అతీతంగా ఎటువంటి స్వార్థం లేకుండా ఆ తల్లి స్వలాభం చూసుకోకుండా నియోజవర్గ ప్రజల కోసం ఎన్ని ఇబ్బందులు వచ్చినా, ఎన్ని కష్టాలు వచ్చినా బడుగు, బలహీన వర్గాల వారి కష్టాలలో నేనున్నాను అని భరోసా ఇస్తూ, వారి కష్టాలలో పాలు పం చుకొని ఆర్థికంగా వారికి సహాయం చేసి వందల కుటుంబాల వారి కన్నీళ్లు తుడిచి సంతోష్ పడే డేరింగ్ డాషింగ్ డైనమిక్ లీడర్ మన తల్లి ముక్క వరలక్ష్మిశుక్రవారంపుట్టినరోజు జరుపుకోవడం మనకు ఎంతో సంతోష కరం, అలాగేఇలాంటిపుట్టినరోజులుమరెన్నో సుఖ సంతోషాలు, ఆయు ఆరోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఇంకా వందలాదిమంది నిరుపేద బడుగు బలహీన కుటుంబాల వారికి చేదోడుగా నిలవాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నాను అని కార్మిక సంఘం అధ్యక్షుడు పండు గోల మణి తెలియజేశారు

# ఉపాధి బకాయిలు తక్షణం విడుదల చేయాలి

**– వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసులు**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ కార్మికులకుఇవ్వాల్సిన వేతన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం మాలేపాడు, బొమ్మనచెరువు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. కార్మికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని పలువురు కార్మికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సంద ర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ పది వారాలుగా ఉపాధి కార్మికులు పనులు చేస్తున్నా ఒక్కరోజు వేతనం కూడా ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. దీంతో ఉపాధి కార్మికులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారన్నారు. తక్షణమే బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వం చూడడం దుర్మార్గమన్నారు. ఈ చట్టం వల్ల ఎంతోమంది పేదలు లబ్ధిపొందు తున్నారన్నారు. పనిదినాలను 200 రోజులకు పెంచాలని,రోజువారీ కూలీ రూ.600 ఇవ్వాలని కోరారు. గతంలో మాదిరిగా కార్మికులకు పే స్లిప్పులు అందించాలని, పనిముట్లు అందించాలని,ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ.ఐదు లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.శివ,నాగరాజు,రాజు, పార్వతి, వెంకట నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నెంబర్ 513 స్థలంలో సర్వహక్కులు మావే

**– రైతు రమేష్ నాయుడు అధికారులకు వినతి – అక్రమంగా వేసిన గుడిసెలను తొలగించిన రెవెన్యూ అధికారులు**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రెడ్డీస్ కాలనీ పరిధిలోని 513 సర్వే నెంబర్ స్థలంలో రెవెన్యూ అధికారులు శుక్రవారం గుడిసెల తొలగింపు చేపట్టారు. ఈ స్థలానికి సంబంధించి పాస్‌బుక్, కోర్టు ఆర్డర్ కలిగి ఉన్నామని స్థానిక రైతు కే.రమేష్ నాయుడు తెలిపారు. అయితే ఈ స్థలాన్ని రజక సంఘం సంబంధించిన వారు తమకు పట్టాలున్నాయంటూ గుడిసెలు వేయడానికి ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న రెవిన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ ఐ) బాల సుబ్రమణ్యం సంఘటన స్థలానికి చేరుకొని గుడిసెలను తొలగించారు. మరోసారి గుడిసెలు వేయడానికి ప్రయత్నిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కే. రమేష్ నాయుడు మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు తొలగించిన గుడిసెలు ఉన్న సర్వే నెంబర్ 513 స్థలం తమదేనని,తమ అమ్మగారైన కె.ప్రమీలమ్మ పేరుపై పాస్‌బుక్ కలిగి ఉన్నామని తెలిపారు. అంతేకాక,సర్వే నెంబర్ 511-1బి,12 స్థలం కూడా 1959 సంవత్సరం నుండి తమ కుటుంబ అనుభవంలోనే ఉందని ఆయన స్పష్టం చేశారు. అప్పటినుండి తాము ఈ స్థలాల్లో నిరంతరంగా వ్యవసాయం చేసుకుంటున్నామని,దీనికి సాక్ష్యంగా ఈ స్థలంలో తమ కుటుంబం ఏర్పాటు చేసిన వ్యవసాయబోర్లు కూడా ఉన్నాయని వివరించారు. ఈ స్థలానికి సంబంధించి తమకు అనుకూలంగాఉన్నకోర్టుఆర్డర్ కూడా తమ వద్ద ఉన్నట్లు ఆయన వెల్లడించారు.